

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 20 మే 2026 పేజీలు : 16

మత్స్యకారుల సేవలో గంగపుత్రులకు అండగా..

ప్రజా ప్రభుత్వం

అనకాపల్లి జిల్లాలో 13,661 మత్స్యకార కుటుంబాలకు రూ.27.32 కోట్ల ఆర్థిక సాయం

అనకాపల్లి ప్రతినిధి , మే 19 (మనసు లో మాట): వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆదుకునేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న 'మత్స్యకారుల సేవలో' పథకం కింద అనకాపల్లి జిల్లాలో మొత్తం 13,661 అర్హులైన మత్స్యకార కుటుంబాలకు రూ.27,32,20,000 ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేసింది.

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ, మత్స్యకార కుటుంబాలు వేట నిషేధ కాలంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మత్స్యకారుల ఆదాయం పెంపు కోసం సీవీడ్ సాగు వంటి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వరుసగా రెండో ఏడాది కూడా మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం అభినందనీయ మన్నారు. మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రతి సంవత్సరం చేపల సంరక్షణ కోసం అమలు చేసే 61 రోజుల వేట నిషేధ కాలంలో ఉపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. జిల్లాలో నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తి నియోజకవర్గంలో 960 మంది మత్స్యకారులకు రూ.1.92 కోట్లు, ఎలమంచిలి నియోజకవర్గంలో 4,352 మంది మత్స్యకారులకు రూ.8.7 కోట్లు,పాయకరావుపేట నియోజకవర్గంలో 8,349 మంది మత్స్యకారులకు రూ.16.69 కోట్లు ఆర్థిక సాయం జమైంది.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారిణి జి. విజయ, స్థానిక మాజీ జెడ్పీటీసీ , సర్పంచ్, మండల కోపరేటివ్ సభ్యులు, మత్స్యకారులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

రామ్మోహన్ నాయుడుతో ఎయిమ్స్ డైరక్టర్ భేటీ

- ఉద్దానం కిడ్నీ సమస్యపై భేటీలో ప్రముఖంగా చర్చ
- ప్రస్తుత స్థితిని తెలిపిన రామ్మోహన్ నాయుడు
- త్వరలోనే క్షేత్ర స్థాయి పర్యటన జరపాలని సూచన
- కలసి పనిచేయడానికి నిర్ణయం

శ్రీకాకుళం, (మనసులో మాట) మే 19 : ఎయిమ్స్ డైరక్టర్, నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ ఎం.శ్రీనివాస్ మంగళవారం నాడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి – మిగతా వార్త 2లో

విశాఖ జిల్లాలో మత్స్యకారుల ఖాతాలో

27.19 కోట్లు జమ

విశాఖ సిటీ మే 18(మనసులో మాట).. మత్స్యకారుల వేట నిషేధిత భృతి కింద జిల్లాలో13,597 మందికి 27 కోట్ల రూపాయలు ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన మత్స్యకారుల సేవ కార్యక్రమంలో పాల్గొనగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జాయింట్ కలెక్టర్ జి .విద్యాధరి, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ యాదవ్, కలెక్టరేట్ నుంచి వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేట నిషేధభృతి కింద మత్స్యకారులకు – మిగతా వార్త 2లో

మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

మత్స్యకారులకు వేట విరామంలో సిఎం రూ.20 వేలు ఆర్థిక సహాయం - ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస, మే 19 (మనసులో మాట).. ప్రజా శ్రేయస్సు, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మత్స్యకారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ నిర్ణయాలు మత్స్యకారులకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆమె తెలిపారు. వేట విరామ సమయంలో ఉపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు అండగా నిలిచేందుకు "సీఎం భరోసా" పథకం కింద అందించే ఆర్థిక సహాయాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచడం ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని ఆమె కొనియాడారు.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 లక్షల మంది మత్స్యకార కుటుంబాలకు ఈ పథకం ద్వారా నేరుగా లబ్ధి చేకూరుతుందని ఆమె తెలిపారు. సముద్రంలో వేట నిషేధం అమలులో ఉన్న సమయంలో మత్స్యకారులు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని, అలాంటి సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక భరోసా వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కష్టజీవుల పక్షాన నిలుస్తూ మత్స్యకారుల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని ఆమె స్పష్టం చేశారు. శ్రీకాకుళం – మిగతా వార్త 2లో

తీవ్ర ఎండలపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్

పార్వతీపురం మనసులో మాట , మే 19: పార్వతీపురం మన్యం జిల్లాలో రాబోయే ఐదు రోజుల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి సూచించారు. వాతావరణ శాఖ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ విభాగం నివేదికల ప్రకారం జిల్లాలోని పలు మండలాలు 'డేంజర్ కేటగిరీ'లోకి వెళ్లే అవకాశం ఉందన్నారు. – మిగతా వార్త 2లో

రామ్మోహన్ నాయుడుతో ఎయిమ్స్ డైరక్టర్ భేటీ

– మొదటి పేజీ తరువాయి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. కేంద్ర మంత్రి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. ఇద్దరి మధ్య శ్రీకాకుళం జిల్లాలో ఆరోగ్య సమస్యలు, పరిష్కార మార్గాల గురించి చర్చ నడిచింది. ప్రధానంగా ఉద్దానం కిడ్నీ సమస్య.. సమస్యపై అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారాలు, నూతన పరిష్కారాలపై విస్తృతంగా చర్చించారు. కూటమి సర్కారు అందిస్తున్న తోడ్పాటు, పలాస కిడ్నీ ఆసుపత్రిలో ఇటీవల ప్రారంభించిన అధునాతన సేవలను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలియపరిచారు. ప్రజారోగ్య సంరక్షణ కోసం కలసి పనిచేయాలని ఒక నిర్ణయానికి వచ్చారు. త్వరలోనే క్షేత్ర స్థాయిలో పర్యటన జరపాలని, మరిన్ని సూచనలు చెయ్యాలని ఎయిమ్స్ డైరక్టర్ శ్రీనివాస్ ను కేంద్ర మంత్రి కోరారు.

తీవ్ర ఎండలపై అప్రమత్తంగా ఉండాలి

– మొదటి పేజీ తరువాయి జిల్లాలో 41 డిగ్రీల సెల్సియస్ నుండి 54 డిగ్రీల సెల్సియస్ వరకు హీట్ ఇండెక్స్ నమోదయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా కురుపాం, గుమ్మలక్ష్మీపురం, సీతానగరం, సాలూరు, పాచిపెంట, మక్కువ, సీతంపేట, భామిని, కొమరాడ, వీరఘట్టం, బలిజిపేట, జియ్యమ్మవలస, పార్వతీపురం, గరుగుబిల్లి మరియు పాలకొండ మండలాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా మధ్యాహ్న సమయంలో అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు.

ప్రజలు తరచూ మంచినీరు, ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, వృద్ధులు, చిన్నపిల్లలు మరియు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి సూచించారు. జిల్లా యంత్రాంగం అన్ని అవసరమైన చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు.

విశాఖ జిల్లాలో మత్స్యకారుల ఖాతాలో 27.19 కోట్లు జమ

– మొదటి పేజీ తరువాయి జిల్లాలో 27 కోట్ల 19 లక్షల 40 వేలు మెగా చెక్కును అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ప్రభుత్వం వేట నిషేధ భృతి కింద కుటుంబానికి 20వేల వంతున విడుదల చేసింది అన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది 1500 మంది లబ్ధిదారులను చేర్చినట్లు ఆయన తెలిపారు. ఇంతకు ముందు మెకానైస్డ్ బోట్లలో పనిచేసే సిబ్బంది 6గురికి మాత్రమే జీవన భృతి వర్తించగా ప్రస్తుతం 8 నుండి 10 మంది వరకు ఈ పథకంలో చేరుస్తున్నామన్నారు. ఇంకెవరైనా మిగిలి ఉంటే వారిని కూడా గుర్తించి ఈ పథకంలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు లక్ష్మణరావు, మత్స్యకార బోట్ల ఓనర్లు, మత్స్యకారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

– మొదటి పేజీ తరువాయి కలెక్టరేట్‌లో నిర్వహించిన "మత్స్యకారులకు వేటవిరామానికి సీఎం భరోసా" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సహచర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, మత్స్యకారుల ఆర్థిక భద్రత కల్పించడం, కుటుంబాలకు స్థిరత్వం ఇవ్వడం లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆమె వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధిలో మత్స్యకారుల పాత్ర ఎంతో కీలకమని, వారి సంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, జిల్లా అధికార యంత్రాంగం, మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ చర్యల పట్ల మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పీడిత ప్రజల విముక్తి కోసం జీవితాన్నే అంకితం చేసిన యోధుడు సుందరయ్య

రాజాం, మే 19,మనసులో మాట: భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత .నిస్వార్థానికి, త్యాగానికి ప్రతిరూపం.. కమ్యూనిస్టు నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య రాజాం లో జరిగిన 41వ వర్ధంతి కార్యక్రమంలో కార్మిక నేత సిహెచ్ రామ్మూర్తి నాయుడు కొనియాడారు. 1913 మే 1న ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో జన్మించిన సుందరయ్య చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను గమనించారు. భూస్వామ్య వ్యవస్థలో రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న దోపిడీ ఆయనను తీవ్రంగా కలిచివేసింది. అదే ఆయనను కమ్యూనిస్టు భావజాలం వైపు నడిపించింది. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన తర్వాత రైతాంగ, కార్మిక ఉద్యమాలకు తన జీవితాన్ని అంకితం చేశారు.

చమహోన్నత నాయకుడు – కామ్రేడ్ పి.ఎస్.

పుచ్చలపల్లి సుందరయ్య గారు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు; ఒక వ్యవస్థ, ఒక నైతిక విలువల శిఖరం. కోట్లాది మంది పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్నే ధారపోసిన త్యాగధనుడు.

భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ, తన ఆస్తినంతటినీ ప్రజల కోసం, పార్టీ కోసం త్యాగం చేసి ఆదర్శంగా నిలిచారు. తన కుల సంకేతమైన 'రెడ్డి' అనే తోకను తొలగించుకుని, సమాజ శ్రేయస్సు కోసం 'సుందరయ్య'గా మారారు.

చతెలంగాణ సాయుధ పోరాటం: వెట్టిచాకిరి, నిజాం నవాబుల,దేశ్ముఖ్ దొరల, భూస్వాముల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి అగ్రభాగాన నిలిచి నాయకత్వం వహించారు.

పార్లమెంట్ సభ్యుడిగా (రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా) ఉన్న కాలంలో కూడా సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లిన ఆయన నిరాడంబరత, నేటి తరానికి ఎప్పటికీ ఒక గొప్ప పాఠం.

ప్రజాసేవలో సుందరయ్య గారు చూపిన మార్గం నిరంతరం అనుసరణీయం. ఆయన ఆశయాల సాధన కోసం, శ్రామిక వర్గశ్రేయస్సు నిరంతరం పోరాడుతూనే ఉంటుంది. నేటి యువత రాజకీయాలను ఒక కెరీర్‌గా చూస్తున్న సమయంలో సుందరయ్య జీవితం రాజకీయాల అసలు అర్థాన్ని గుర్తు చేస్తుంది. ప్రజల కోసం జీవించడం, త్యాగం చేయడం, నిస్వార్థంగా పని చేయడం, సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడం ఇవే నిజమైన నాయకత్వ లక్షణాలని ఆయన నిరూపించారు.

సమాజంలో ఉన్న అసమానతలను తొలగించాలంటే ప్రజా ఉద్యమాలే మార్గమని ఆయన నమ్మారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విడదీయకుండా శ్రమజీవుల ఐక్యత కోసం ఆయన కృషి చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలంటే సంఘటిత పోరాటాలు అవసరమని ఆయన జీవితం చెబుతోంది.

దేశంలో నేడు పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, కార్పొరేట్ దోపిడీ, నిరుద్యోగం, రైతుల సంక్షోభం, కార్మిక హక్కుల హరణ, సామాజిక వివక్ష వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయి. ఇలాంటి సమయంలో సుందరయ్య ఆలోచనలు మరింత ప్రాసంగికంగా మారాయి.

జోహార్ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య!

అమరజీవి సుందరయ్య గారి ఆశయాలు వర్ధిల్లాలి!

అనిల్ కుమార్, శ్రీనివాస్ రావు, రాము, రాజు, గణపతి, సోమేష్, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

సారిపల్లిలో మహిళలకు చట్టాలపై అవగాహన

– నెల్లిమర్ల ఎస్ ఐ బి.గణేష్

నెల్లిమర్ల, మే 19 మనసులో మాట ; మహిళలు, బాలికల రక్షణే లక్ష్యంగా నెల్లిమర్ల పోలీసులు ముందుకెళ్తున్నారు. మంగళవారం మండలంలోని సారిపల్లి గ్రామంలో ఎస్ఐ బి. గణేష్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారికి అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణల గురించి వివరించారు. బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు 'పోక్సో' చట్టం కల్పిస్తున్న రక్షణల గురించి వివరించారు. ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గొలుసు దొంగతనాల (చైన్ స్నాచింగ్) నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, దీనివల్ల బాలికల భవిష్యత్తు, ఆరోగ్యం దెబ్బతింటాయని ఆయన హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు వివరించారు.

వేసవిలో పాడి పశువుల పెంపకంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

– నర్సీపట్నం పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి డబ్ల్యూ రాంబాబు

నర్సీపట్నం రూరల్, మే 19, (మనసులో మాట) : వేసవికాలంలో పశువుల పెంపకంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నర్సీపట్నం పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డబ్ల్యూ రాంబాబు అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, వేడి గాలులు, నీటి కొరత కారణంగా పాడి పశువులు తీవ్ర ఒత్తిడికి గురవుతాయని, దీనివల్ల పాల ఉత్పత్తి తగ్గడం, ఆహార స్వీకరణ తగ్గడం, శరీర బలహీనత, వంధ్యత్వ సమస్యలు కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని అన్నారు . కాబట్టి రైతులు వేసవిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం అవసరం అని తెలిపారు. పశువులను ఎండ నేరుగా తగలకుండా షెడ్లు, చెట్ల కింద ఉంచాలని, షెడ్ల పైభాగానికి గడ్డి, కొబ్బరి ఆకులు లేదా తాటి ఆకులతో కప్పడం ద్వారా ఉష్ణోగ్రత తగ్గించవచ్చు అని, ,షెడ్లలో గాలి సరిగా వెళ్లేలా ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న వేళల్లో పశువులను మేతకు పంపకూడదని.

షెడ్లు చుట్టూ నీటిని చల్లడం ద్వారా చల్లదనం కలిగించాలని అన్నారు. తాగునీటి నిర్వహణ పశువులకు ఎల్లప్పుడూ పరిశుభ్రమైన చల్లటి నీరు అందుబాటులో ఉంచాలని, వేసవిలో సాధారణం కంటే ఎక్కువ నీరు అవసరమవుతుందని, పెద్ద పశువుకు రోజుకు 6080 లీటర్ల వరకు నీరు అవసరం పడుతుందన్నారు. నీటి తొట్టెలను ప్రతిరోజూ శుభ్రపరచాలని, ఆహార నిర్వహణ లో పచ్చిమేత ఎక్కువగా ఇవ్వాలని, పొడి గడ్డి మాత్రమే కాకుండా మొక్కజొన్న, జొన్న, నాపియర్ గడ్డి వంటి పచ్చిమేత అందించాలన్నారు.

ఖనిజ లవణ మిశ్రమం మినరల్ మిక్సర్ ఉప్పు తప్పనిసరిగా ఇవ్వాలని,

ఉదయం సాయంత్రం చల్లని సమయాల్లో మేత వేయడం మంచిదన్నారు.

పాడైన లేదా ఫంగస్ పట్టిన దాణా ఇవ్వకూడదని,పాడి రైతులకు ఆయన సూచించారు.

ఆర్టీసి లో సమస్య లు పరిష్కరించాలని

ఎన్ఎంయు నిరసన

పాలకొండ, మే 19,మనసులో మాట : ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పాలకొండ డిపోలొ మంగళవారం ఎన్ ఎం యు ఏ ఆఫీస్ లో ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంనకు జోనల్ నెంబర్ ఎం.వైకుంఠం సీనియర్ నాయకులు బి. యస్ రావు, ఎమ్మార్ మూర్తి, డీజే బాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిపో కార్యదర్శి వావిలపల్లి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 123 డిపోలలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఆర్టీసీ ఉద్యోగులు సమస్యలపై 20, 21 తేదీ లలో ఉదయం 04:00 గంటలు ప్రింటెడ్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని అలాగే ఉదయం 10 గంటలకు డిపో గేటు వద్ద గేట్ మీటింగ్ నిర్వహించదుమని ఈ గేట్ మీటింగ్ నకు రాష్ట్ర కార్యవర్గం, జోనల్ కార్యవర్గం హాజరవుతారు. ముఖ్యంగా విద్యుత్ బస్సులను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితో నిర్వహించే విధంగా చర్య తీసుకోవాలని. స్త్రీ శక్తి బస్సులలో జీరో టికెట్ ఇచ్చే విధానం నిలుపుదల చేసి మిగతా ప్రయాణికులకు టికెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని . తేదీ 13-05-2026 న ప్రభుత్వానికి, ఎండి కి ఇచ్చిన మెమోరండంలోని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కార్యదర్శి డీ.జి.రావు, వై. నిలయ్య, ఎన్. మహేష్. డిఆర్ రావు పాల్గొన్నారు.

జిల్లాలో మందుల కొరత లేకుండా ముందస్తు చర్యలు

- డ్రగ్ కంట్రోల్ సహాయ సంచాలకులు రజిత

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 19 : ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకు ఈ నెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త ఒకరోజు బంద్‌లో, జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కూడా పాల్గొనబోతున్నట్లు సమాచారం అందిందని డ్రగ్ కంట్రోల్ సహాయ సంచాలకులు కె.రజిత తెలిపారు. ఈ బంద్ వల్ల ప్రజలకు, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. జిల్లాలోని ప్రతి ప్రధాన కేంద్రంలో కనీసం ఒక మెడికల్ షాప్ అయినా తప్పనిసరిగా తెరిచి ఉంచాలని జిల్లా అసోసియేషన్‌కు స్పష్టమైన సూచనలు జారీ చేశామన్నారు. ఈ బంద్ సమయంలోనూ జిల్లాలోని అన్ని ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లలో ఉండే మెడికల్ షాపులు యథావిధిగా పనిచేస్తాయని, కాబట్టి అత్యవసర మందుల కొరత తలెత్తే అవకాశం లేదని ఆమె స్పష్టం చేశారు. అలాగే కార్పొరేట్ ఫార్మసీలైన 'మెడ్ప్లస్' యాజమాన్యం తాము ఈ బంద్‌లో పాల్గొనడం లేదని, జిల్లాలోని తమ అన్ని బ్రాంచ్‌లు సాధారణ రోజుల్లో లాగే పనిచేస్తాయని ప్రకటించినట్లు రజిత పేర్కొన్నారు. మరో ప్రముఖ సంస్థ 'అపోలో ఫార్మసీ' సైతం జిల్లాలోని తమ దుకాణాల్లో కనీసం 50 శాతం షాపులను తెరిచే ఉంచుతామని హామీ ఇచ్చిందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు మందులు సకాలంలో అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు. బంద్ రోజున మందుల కొనుగోలులో ప్రజలకు ఏవైనా ఇబ్బందులు లేదా సమస్యలు ఎదురైతే తక్షణమే అధికారులను సంప్రదించవచ్చని సూచించారు. విజయనగరం డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఆర్. లలితను 7382934399 నంబర్‌లో గానీ, బొబ్బిలి డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఎ. లావణ్యను 7382934327 నంబర్‌లో గానీ సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని డ్రగ్ కంట్రోల్ సహాయ సంచాలకులు కె. రజిత ఒక ప్రకటనలో తెలియజేశారు.

కార్పొరేషన్ లో రాజకీయ ఉత్కంఠ

(విజయనగరం - మనసులో మాట జిల్లా ప్రతినిధి)

విజయనగరం కార్పొరేషన్ లో రాజకీయ ఉత్కంఠ నెలకొంది. డివిజన్ల విభజన ప్రక్రియ పూర్తి కావడంతో అన్ని రాజకీయ పార్టీల్లోనూ ఆదుర్ద వ్యక్తమవుతోంది. విభజనకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో రాజకీయ పార్టీల్లోనూ, నాయకుల్లోనూ అలజడి మొదలైంది. విజయనగరం కార్పొరేషన్లో ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లను 62 డివిజన్లుగా విభజించారు. ప్రస్తుతం ఉన్న వార్డులలో ఏయే ప్రాంతాలను కలిపారు. వేటిని విడదీశారు. తమకు అనుకూలంగా వార్డుల సరిహద్దుల నిర్ధారణ జరిగిందా? లేదా? అనే ఉత్కంఠతో నాయకులు కొట్టుమిట్టాడుతున్నారు. విభజనకు తోడుగా రిజర్వేషన్ల ఖరారు ఎలా ఉంటుందోనని సందిగ్ధతలో ఉన్నారు. కార్పొరేషన్ ఎన్నికలు 2029లో జరిగే శాసనసభ, పార్లమెంటు ఎన్నికలకు రెఫరెండంగా భావిస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీల్లో ఆందోళన, ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఒకే రాజకీయ కూటమిగా ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కార్పొరేషన్ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నాయి. వేరొకవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా బరిలో నిలిచేందుకు నడుం బిగిస్తోంది. కార్పొరేషన్ ఎన్నికల్లో ఉభయ కమ్యూనిష్టు పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీకి ఆసక్తి చూపుతున్నారు. వేరొక వైపు కూటమి పార్టీలు సీట్లు సర్దుబాటుపై సమాలోచనలు చేస్తున్నాయి. విజయనగరం కార్పొరేషన్ లో 50 నుంచి 62కు డివిజన్లు పెరిగిన నేపథ్యంలో 12 డివిజన్లు బిజెపికి, జనసేన పార్టీలకు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై కూటమి నేతల మధ్య తర్జనభర్జనలు సాగుతున్నాయి. అదే తరుణంలో కూటమి నేతల ఎత్తుగడలను వైఎస్సార్ సీపీ నాయకులు నిశితంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న అభ్యర్థులతోపాటు, పోటీకి ఆసక్తి చూపని డివిజన్లలో కొత్తవారిని రంగంలోకి దించేందుకు పావులు కదుపుతున్నారు. సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఇటు కూటమి, అటు వైసీపీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. అభ్యర్థుల రాజకీయ నేపథ్యం, ఆర్థిక స్థితిగతులు, ప్రజల్లో ఉన్న ఇమేజ్ తదితర వాటిని పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2011 జనాభా లెక్కల ఆధారంగా ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లు 62కి పెరిగాయి. డివిజన్ల పెంపు ప్రక్రియను టౌన్ ప్లానింగ్ అధికారులు సంపూర్ణంగా పూర్తి చేశారు. పెంచిన డివిజన్ల జాబితాను సరికొత్త మ్యాప్ లతో సోమవారం పత్రికల ద్వారా ప్రచురించడం, నోటీసు బోర్డులో ప్రకటించడం జరిగింది. ఈ విభజన ప్రక్రియపై వారం పాటు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తారు. డివిజన్ల పునర్విభజన ప్రక్రియను 2011 జనాభా లెక్కల ప్రకారం చేపట్టాలని నిర్దేశించిన ప్రభుత్వం.. రెండు నుంచి మూడు లక్షల జనాభా ఉంటే 62 డివిజన్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. విజయనగరంలో ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లతోపాటు మరో 12 డివిజన్లు (62) పెరిగాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం నగరంలో 2,44,598 మంది జనాభా ఉంది. ప్రస్తుతం ఈ జనాభా మూడు లక్షలకు పైబడి ఉంటుందని ఒక అంచనా. 2020లో అప్పటి వార్డుల సంఖ్యను 40 నుంచి 50కి పెంచారు. అప్పట్లో వార్డుల విభజన శాస్త్రీయంగా జరగలేదని, అప్పటి నాయకులు ఇష్టారాజ్యంగా చేపట్టారనే విమర్శలు కూడా లేకపోలేదు. నగరంలో 2020 నాటికి ఫైనలైజేషన్ ఓటరు జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు 2,04,421 మంది ఉన్నారు. ఇందులో 1,00,005 మంది పురుషులు, 1,04,386 మహిళలు, 30 మంది ఇతరులు ఉన్నారు. నగరంలో పెరిగిన జనాభా సంఖ్యను బట్టి ఓటర్ల సంఖ్య 30 నుంచి 50 వేల వరకు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. ఎట్టకేలకు విభజన ప్రక్రియ పూర్తి కావడంతో ప్రజాభిప్రాయాలు సేకరించాక, రీనోటిఫికేషన్ ఇచ్చి, ఫైనల్ నోటిఫికేషన్ నివేదించనున్నారు. ఫైనల్ నోటిఫికేషన్ వచ్చాక అసలైన రాజకీయం బయటపడే అవకాశం ఉంది.

ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సేదు మాధవన్

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 19:

జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సేదు మాధవన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులు కు భూసేకరణకు సంబంధించి కలెక్టరేట్ నుండి మంగళ వారం వర్చువల్ గా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ సంబంధించిన ఇంకనూ సమకూర్చవలసిన భూ సేకరణ పై సమీక్షించారు. ట్రైబల్ యూనివర్సిటీ కి విద్యుత్ స్థాపన ఏర్పాట్లు పై సూచిస్తూ ఆ ప్రాంతంలో ఉన్న ఎలక్ట్రికల్ టవర్లు తక్షణం తీయవలసిన అవసరముందని అదేవిధంగా కొత్త గా హెచ్ టి లైన్లు వేయుటకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. భూసేకరణ అనంతరం ఆర్థిక అనుమతులు వచ్చిన వెంటనే బిల్స్ అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తారకరామ తీర్థసాగర్, తోటపల్లి ప్రాజెక్టులు , జాతీయ రహదారులు, మూడో రైల్వే లైన్, కొత్తవలస- విజయనగరం నాలుగో రైల్వేలైన్, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి తదితర ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్షించారు. ప్రాజెక్టుల వారీగా పనుల ప్రస్తుత పరిస్థితిని సమీక్ష చేశారు. శాఖాధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించిన తర్వాతే బడ్జెట్ అంచనా వేయాలన్నారు. వివిధ దశలలో గల భూ సేకరణ ప్రక్రియలను నిర్ణీత గడువు లోగా పూర్తిచేసి, ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. జాతీయ రహదార్లు విస్తరణ నిమిత్తం సుమారు ఎనభై ఎకరాలకు రెవిన్యూ శాఖ అనుమతులు, అదేవిధంగా స్ట్రక్చర్ల అంచనాలకు ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించారు. సంబంధిత భూ లావాదేవీలలో కోర్టులో ఉన్న కేసుల పరిష్కారానికి కృషిచేయాలని రెవిన్యూ అధికారులను కోరారు. భూ సేకరణ పూర్తయిన వాటికి బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని తెలిపారు. అవార్డ్ కు సిద్ధంగా ఉన్నవాటికి అవార్డ్స్ పాస్ చేయాలన్నారు. భూసేకరణ పనులన్నింటికి ప్రాధాన్యత నిచ్చి పూర్తి చేయాలన్నారు. తిరస్కరణ మ్యుటేషన్లకు గ్రామసభలో కారణాలు వివరించాలి జిల్లాలో పెండింగ్ మ్యుటేషన్లను వెంటనే పరిష్కరించాలని ఇంచార్జ్ కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, సర్వేయర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో తిరస్కరణలకు గురైన మ్యుటేషన్లు కోసం గ్రామసభలు పెట్టి తిరస్కరణకు గల కారణాలను వివరించాలని అన్నారు. వంగర, చీపురుపల్లి, భోగాపురం, డెంకాడ, కొత్తవలస, గంట్యాడ మండలాల తహసీల్దార్లతో మాట్లాడుతూ ఎక్కువ మొత్తంలో మ్యుటేషన్లు పెండింగు కు గల కారణాలు అడుగుతూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించిన మ్యుటేషన్లను సకాలంలో డిస్పోజల్ చేయాలని అన్నారు. ఇకనుండి ప్రతి రోజూ సమీక్ష నిర్వహించబడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్తిబాబు, ఆర్డీవోలు సుధాసాగర్ , రామ్మోహన్, సుధారాణి , సర్వే ఎడి , తహశీల్దార్లు, సర్వేయర్లు , ఇరిగేషన్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వస్తేనే తెలుగు దేశం పార్టీకి మళ్ళీ భవిష్యత్తు

- నారా లోకేష్ కి మించిన జనాదరణ ఎన్టీఆర్ కి ఉంది - అత్యధిక శాతం మంది అభిప్రాయం కూడా ఇదే

- గూగుల్ డేటా సెంటర్ తో ప్రయోజనం లేదు - తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కీలక వ్యాఖ్యలు

విశాఖపట్నం : తెలుగు దేశం పార్టీ 2029 లో కూడా మళ్లీ అధికారంలోకి రావాలంటే పార్టీకి జూనియర్ ఎన్టీఆర్ అవసరం తప్పనిసరి అని .. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. ఈనెల 20వ తేదీన ఎన్టీఆర్ జన్మదినం నేపథ్యంలో బి.వి.రామ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మంగళవారం ఉదయం డాబాగార్డెన్స్ లోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించారన్నారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పని చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. ఇదే క్రమంలో ఆయన కుమార్తె పురందరేశ్వరి, నందమూరి హరికృష్ణ తండ్రి వారసత్వాన్ని అనుసరించగలిగారన్నారు. అయితే పురందరేశ్వరి ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో కొనసాగుతుండగా.. హరికృష్ణ దురదృష్టవశాత్తు, ఈ లోకం నుంచి దూరమయ్యారని ప్రస్తావించారు. నందమూరి బాలకృష్ణ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నప్పటికీ తండ్రి మార్కును ఆయన సొంతం చేసుకోలేకపోయారన్నారు. ఈ పరిస్థితులలో యువతరం నాయకులు తెర పైకి రావాల్సిన అవసరం ఉందని రామ్ ప్రస్తావించారు. ఇటు మన రాష్ట్రంలో లోకేష్, పవన్ కళ్యాణ్, పొరుగున ఉన్న తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ ఇదే కోవలోకి వస్తారన్నారు.

ఎన్టీఆర్ వారసుడు ఎవరు ?

అయితే నాటి ఎన్టీఆర్ వారసుడు ఎవరు అనే ప్రస్తావ-నకు వచ్చేసరికి ప్రశ్నార్థకం మాత్రమే కనిపిస్తుందన్నారు. ఈ పరిస్థితులలో నాటి నందమూరి తారక రామారావు పేరుతో పాటు అంతటి ప్రజాదరణ కలిగిన వ్యక్తి జూనియర్ ఎన్టీఆర్ అని తను భావిస్తున్నానన్నారు. తన అభిప్రాయంతో తెలుగు ప్రజలు కూడా ఏకీభవిస్తారని.. అత్యధిక శాతం మంది అభిప్రాయం కూడా ఇదే అవుతుందనే నమ్మకం తనకు ఉందన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే నాడు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ 2029 లో కూడా మళ్లీ అధికారంలోకి రావాలంటే పార్టీకి జూనియర్ ఎన్టీఆర్ అవసరం తప్పనిసరి అని బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో 2029 ఎన్నికలకు మరో మూడేళ్ల వ్యవధి ఉన్నప్పటికీ... ఇప్పటి నుంచే జూనియర్ ఎన్టీఆర్ ప్రత్యక్ష రాజకీయాల వైపు అడుగుల వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి నుంచే ఆ ప్రయత్నం మొదలుపెడితే 2029 ఎన్నికల నాటికి తెలుగు దేశం పార్టీ ఆంధ్రప్రదేశ్లో అత్యంత బలమైన పార్టీగా అవతరిస్తుందన్నారు.

గూగుల్ డేటా సెంటర్ తో ప్రయోజనం లేదు

విశాఖపట్నంకి గూగుల్ డేటా సెంటర్ వస్తే పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారని.. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంటెలిజెన్స్ చీఫ్ గా పని చేసిన రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఏ.బీ.వెంకటేశ్వరరావు అంచనా ప్రకారం 500 ఉద్యోగాలకు మించి రావన్నారు. ఈ పరిస్థితులలో గూగుల్ డేటా సెంటర్ వల్ల నిజంగా లక్షలాది ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం ఉంటే అదే అంశంపై ఈ నెల 17న చర్చకు రావాలని సవాల్ చేసానన్నారు. అయితే నారా లోకేష్ స్పందించకపోవడం వల్ల గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేసినా.. 500కి మించి ఉద్యోగాలు రావని సులువుగా అర్థమవుతుంది అన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఎంతో విలువైన భూములను ఎకరా 99 పైసలు చొప్పున దారాదత్తం చేయాల్సిన అవసరం ఏముందని, 27 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ సబ్సిడీ ఎందుకోసం అని బి.వి.రామ్ ప్రశ్నించారు.

చంద్రబాబుకు ధన్యవాదాలు

మహానాడును తక్కువ ఖర్చుతో హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్న తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను తాను అభినందిస్తున్నానని తెలిపారు. ఇంధన సంక్షోభం నేపథ్యంలో తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన మహానాడు ను రద్దు చేయాలని తెలుగు శక్తి అంతకుముందే డిమాండ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఏది ఏమైనప్పటికీ తెలుగు ప్రజల క్షేమం కోసం పార్టీలతో సంబంధం లేకుండా తెలుగు శక్తి పోరాటం చేస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, పెద్దాడ రమణ, పెంటకోట త్రినాథ రావు, సన్ మూర్తి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం కూలీలకు వరం

ఉపాధి పనులను ప్రారంభిస్తున్న కాంద్రేగుల గాంధీ

మునగపాక, మే 19, మనసులో మాట.. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కూలీలకు ఒక వరం లాంటిదని మూలపేట జనసేన పార్టీ అధ్యక్షుడు కాంద్రేగుల గాంధీ అన్నారు. మండలంలోని మూలపేట పంచాయితీ గంగాదేవి పేట గ్రామంలో చెరువులో పూడిక తీత పనులను కాంద్రేగుల గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఈ పథకం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల స్వరూపలే మారిపోయాయని, అలాగే గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు. అనకాపల్లి అవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు చెరువులు పూడిక తీత పనులు చేపట్టడం ఎంతో ఆనందం గా ఉందని, ఇప్పటికే సాగునీటి కాలువలు పూడికతీత పనులు పూర్తి అయ్యాయని, దీన్ని వలన సాగునీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా పంటలకు పుష్కలమైన నీరు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాదేవి పేట జనసేన నేత కేవీఏ నాయుడు, టిడిపి నేత ఆడారి జనార్దన్ రావు, కాంద్రేగుల నాగేంద్ర, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పి కుమారస్వామి, వెంకట అప్పారావు, విశ్వనాథం, బాబ్జి, చిన్న, ఆడారి శంకర్రావు, సునీత, లావణ్య, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి పలువురు పాల్గొన్నారు.

భానుడు ఉగ్రరూపానికి బెంబేలెత్తిపోతున్న ప్రజలు

నిర్మానుష్యంగా ఉన్న

అనకాపల్లి అచ్యుతాపురం మెయిన్ రోడ్డు

మునగపాక, మే 19, మనసులో మాట.. ఒక్కసారిగా వాతావరణం లో మార్పులు సంభవించడంతో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8 గంటలు నుండి విపరీతమైన ఎండలు కాయడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో ఎప్పుడు జనాలతో రద్దీగా ఉండే అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు జన సంచారం లేకపోవడంతో నిర్మాణస్యంగా తయారయింది. ఎప్పుడు లేని స్థాయిలో ఈ సంవత్సరం వాతావరణంలో పెను మార్పులు సంభవించి 40, 50 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు ఉపాధి కూలీలు ఎండ వేడిమి లేకపోవడంతో సక్రమంగా పనులు సాధించుకునేవారు. అయితే ఎండలు పూర్తిస్థాయిలో వేడి ఎక్కడంతో ఉపాధి కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పని చేసే చోట కనీసం టెంట్లు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎండవేడిమికి పిల్లలు వృద్దులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో ఇంటిలో ఉండలేక బయటకు రాలేక నానా అగసాట్లు పడుతున్నారు.

సమిష్టి బాధ్యతగా పెదపెంకిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

- ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతిపురం మనసులో మాట, మే 19 : బలిజిపేట మండలంలో పెదపెంకి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తాను దత్తత తీసుకుంటానని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం ఆ గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎండ తీవ్రతను కూడా లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అన్ని రంగాల్లో పెదపెంకి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఉద్యోగుల తో పాటు, ప్రజలు కూడా సంపూర్ణ సహకారాన్ని అందించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహించి పెదపెంకి గ్రామానికి తొలి విడతలో మూడున్నర కోట్లు, రెండో విడతలో ఆరు కోట్లు, మూడో విడతలో మరో ఆరు కోట్లు మంజూరు చేసేందుకు సిఫార్సు చేశారన్నారు. గ్రామంలోని తాగునీరు, పక్కా కాలువలు, సీ సీ రోడ్లు నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోని సామర్లకోటలో వినూత్నంగా మ్యాజిక్ డ్రైన్లు నిర్మించి ఎంతో ప్రగతిని సాధించారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో



రెండవ గ్రామంగా పెదపెంకి గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం చేపడుతున్నామని, రానున్న రోజుల్లో ఇది విజయవంతం అవుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ సచివాలయంలో అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో బోధవ్యాధిగ్రస్తులు ఎక్కడాలేరని, ఒక్క పెదపెంకి లోనే 164 మంది రోగులు ఉన్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. గ్రామంలో మురుగునీరు కనిపించకుండా మ్యాజిక్ డ్రైన్లు నిర్మించి దోమలను పూర్తిగా నిర్మూలించాలన్నారు. పెదపెంకి గ్రామాన్ని బోధ రహిత గ్రామంగా తయారు చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ నిధులతో పెదపెంకీ గ్రామంలో అభివృద్ధి పనులు చేసేందుకు ఉద్యోగులంతా సమాన బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు బూరాడ రామ్మోహన్ రావు, తెదేపా నాయకులు జి వెంకట నాయుడు, గోపాలరావు, పాపి నాయుడు, సత్యనారాయణ, జగన్మోహన్రావు, గౌరునాయుడు, రాజశేఖర్, గౌరీ శంకర్రావు, అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

బాల బాలికలకు సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

- ఐసిడిఎస్ సూపర్వైజర్ కే అన్నపూర్ణ, కే ఎల్ వి రమ్య

మునగపాక, మే 19, మనసులో మాట.. మండలంలోని ఒంపోలు గ్రామం,, ఎలమంచిలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో "కిషోర్ వికాసం వేసవి కాల సమావేశ" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం" 11 సంవత్సరంలో నుండి 18 సంవత్సరం" లోపు గల బాల బాలికలకు జీవన నైపుణ్య అభివృద్ధి,రుతుస్రావం పరిశుభ్రత,ఆరోగ్యం,యోగ, విద్య,భవిష్యత్ పై అవగాహన స్మార్ట్ ఫోన్స్, ఫోక్సో, గృహహింస చట్టాలపై అవగాహన డ్రగ్స్ వంటి విషయాలపై తేదీ 01.05.2026 నుండి తేదీ 10.06.2026 వరకు వారంలో రెండు రోజులు మంగళవారం మరియు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఆడ పిల్లలతో మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు మగ పిల్లలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అర్థం అయిన భాషలో అన్ని విషయాలపై అవగాహన కల్పించి 15 మంది పిల్లలకు తక్కువ లేకుండా 20 మంది పిల్లలకు మించకుండా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి పిల్లల సమస్యలు లేని గ్రామంగా చేయడం దీని ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమానికి మంగళవారం కే. అన్నపూర్ణ అంగన్వాడి సూపర్వైజర్ మరియు కె.ఎల్.వి.రమ్య జిల్లా బాలల సంరక్షణ విభాగం,క్షేత్రస్థాయి సామాజిక కార్యకర్త హాజరై మాట్లాడుతూ కిషోరి వికాసం "సెషన్ 6 లో భాగంగా చట్టాలపై అవగాహన - వాటి ప్రాముఖ్యత" కోసం పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. బాలల అవసరాలు చదువు చదువుకు కావలసిన పుస్తకాలు,ఆరోగ్యం, ఆడుకోవడానికి కావలసిన వస్తువులు, మానసిక స్థిరత్వం వంటి విషయాలను, పిల్లలపై జరుగుతున్న వేధింపులు,పిల్లల హక్కులకు భంగం కల్పించే విధంగా ఉండటం,చదువు మధ్యలో ఆపివేయడం,ఆర్థిక పరిస్థితులు,ఫీర్ గ్రూప్స్ ప్రెషర్,స్మార్ట్ ఫోన్ కి దూరంగా ఉంటూ వారి భవిష్యత్తును రక్షించుకోవాల ఎఫ్ సిని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో సిహెచ్.వి.సత్యవతి అంగన్వాడి వర్కర్,శ్రావణి అంగన్వాడి సహాయకురాలుమరియు గ్రామ ప్రజల,పిల్లలు పాల్గొన్నారు.

దళితులకు తీరని ద్రోహం చేసిన ద్రోహి వైయస్ జగన్ మోహన్ రెడ్డి

- రాష్ట్ర రహదారులు అభివృద్ధి సంస్థ చైర్మన్, ఎలమంచిలి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ ప్రగడనాగేశ్వరరావు

మునగపాక, మే 19, మనసులో మాట ఎలమంచిలి నియోజకవర్గంలో మునగపాక మండలంలో మునగపాక ఎస్సీ కాలనీలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం పత్రికా విలేకరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై అనేకమైన దాడులు గత ప్రభుత్వంలో జరిగాయని, గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్సీ అనంతబాబు వారి డ్రైవర్ను దళితుడైన సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేస్తే కనీసం స్పందించకుండా, ఎమ్మెల్సీ అనంత బాబుకు అండగా వైసిపి పార్టీ నిలబడిందని, ఒక దళిత డ్రైవర్ను హత్య చేస్తే అప్పటి ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా, నిందితుడికి మద్దతుగా నిలిచిందని, అదేవిధంగా కరోనా సమయంలో నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ సుధాకర్ ను మానసికంగా హింసించి, అనేక ఇబ్బందులకు గురిచేసి సుధాకర్ చనిపోవడానికి కారణం వైసిపి నాయకులు లేనని, వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేకమంది దళితులపై హత్యలు జరగాయని, వైసీపీ ప్రభుత్వంలో 27 దళిత పథకాలను రద్దు చేసిందని, సామాజిక న్యాయంలో కానీ దళితులకు అండగా నిలవడంలో కానీ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని, బాలయోగి ని లోక్సభ స్పీకర్ గా నియమించి దళితులకు దేశంలోనే అత్యున్నత స్థానం కల్పించిందని, అదేవిధంగా ప్రతిభా భారతి ని ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా నియమించి రాష్ట్రంలో మహిళలకు మరియు దళితులకు పెద్దపీట వేశారని, గత ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్యా పథకంలో భాగంగా అంబేద్కర్ గారి పేరును తొలగించిందని, వైసీపీ నాయకులకు గానీ మరియు వారి పార్టీకి గానీ దళితులపై ఏమాత్రం గౌరవం లేదని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు , వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నాయకులు నారా లోకేష్ నాయకత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం దళితులకు అండదండగా ఉంటుందని కోరుకుంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం అధ్యక్షత వహించగా, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, శ్రీకాళహస్తి డైరెక్టర్ బీల స్రవంతి, మునగపాక పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరు నర్సింగరావు, నియోజవర్గ ఎస్సీ సెల్ నాయకులు రేవడి కృష్ణ, మైలపల్లి పోతురాజు, గోవాడ వెంకటరమణ, తంబార్ కి సాంబశివ, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, క్లస్టర్ ఇంచార్జిలు దొడ్డి రమేష్, ఉల్లింగల గోవింద, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు, మండల ఐటీడీపి అధ్యక్షులు పెంటకోట శ్రీరామమూర్తి, ఆడారి జగన్నాథరావు, దొడ్డి బుజ్జి, భీసెట్టి నాగేశ్వరరావు, దాడి జగన్నాధరావు, తదితరులు పాల్గొన్నారు.

భాను ప్రతాపానికి 50 ఎకరాల యూక్లిప్టస్ తోట దగ్ధం పరిశీలించిన ప్రగడ

అచ్యుతాపురం మే 19 మనసులో మాట. అచ్యుతాపురం మండలం దుప్పుతురు గ్రామంలో సుమారు 50 ఎకరాలలో యూక్లిప్టస్ తోట దగ్ధమైంది. ఆ ప్రదేశాన్ని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పరిశీలించారు. దీనికి గల కారణాలు అడిగి తెలుసుకోగా ఉపాధి హామీ పథకంలో భాగంగా మంటలు అంటుకొని సుమారు 50 ఎకరాలలో ఉన్న యూక్లిప్టస్ తోట దగ్ధమైందని తెలిపారు. మంత్రం ప్రగడ నాగేశ్వరరావు అక్కడున్న రైతులతో మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ఉన్నత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బద్ది తాతాజీ, సీనియర్ నాయకులు దేశం శెట్టి అప్పలనాయుడు, దేశం శెట్టి కాసుబాబు, ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు, ప్రగడ రాజు, దేశం శెట్టి తాతయ్యలు తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన నేతలు

మునగపాక, మే 19, మనసులో మాట.. మునగపాక కమ్యూనిస్టు గాంధీ గా పేరుగాంచి దక్షిణ భారత దేశ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి గవర్లఅనకాపల్లి లో సుందరయ్యగంధాలయంలో ఘనంగానిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి మాజీ మండల అధ్యక్షులు కొయిలాడ వెంకట్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ, సిపిఎం సీనియర్ నాయకులు ఆళ్ల మహేశ్వరరావు,మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారని తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మందికి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష నాయకుడిగా పార్లమెంటుకి సైకిల్ మీద వెళ్లేవారని పిల్లలు పుడితే స్వార్థం వస్తుందని పిల్లలు లేకుండా తన జీవితాన్ని, ఆస్తిని ప్రజలకు అంకితం చేశారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు చర్యల పేరుతో పేదల పొట్టలు కొట్టి పెద్ద పెద్ద కార్పొరేట్లకు ప్రజల ఆస్తులను శ్రమను ధారపోస్తున్నారని వీటికి వ్యతిరేకంగా సుందరయ్య చూపినట్టి బాటలో ప్రజా పోరాటాలు ఉధృతం చేసి ప్రజలకు విద్య, ఉపాధి, వైద్యం వంటి మౌలిక సౌకర్యాలు కల్పించేలా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని , సుందరయ్య చూపిన మార్గంలో ప్రయాణించి ఆశయ సాధనకు కృషి చేయాలని వక్తలు కోరారు ఈ కార్యక్రమంలో పెంటకోట జోగి నాయుడు, ఆర్ పరమేశ్వరరావు, ఏ శ్రీనివాసరావు , ఏ.సూరిబాబు, ఎస్. రాజు,తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పథకాన్ని ప్రారంభించండి

కోటవురట్ల(మనసులో మాట) మే19:కోటవురట్ల మండలం కైలాసపట్నం వరాహనది వద్ద నిర్మించిన మంచినీటి పథకాన్ని ప్రారంభించాలని జడ్పిటిసి ఉమాదేవి విజ్ఞప్తి చేశారు. దీనిని సుమారు 1.70 కోట్లతో నిర్మించి ఆరు నెలలు పూర్తికావచ్చిందన్నారు. దీని ద్వారా కైలాసపట్నం, గొల్లపేట, రత్నాలపాలెం గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించడానికి పైప్ లైన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిని ఉపయోగంలోకి తీసుకురాకపోవడంతో మూడు గ్రామాల ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా దీనిని ఇంతవరకు ప్రారంభించలేదని అన్నారు. గ్రామీణ మంచి విభాగం ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం కింద దీనిని నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుత ట్రయిల్ దశలో ఉందన్నారు. పది రోజులుపాటు దీనిని పరిశీలించి తర్వాత నుంచి తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ స్కీంను కైలాసపట్నం పంచాయతీకి అప్పగిస్తామన్నారు.

స్వర్ణకారులు బ్రతుకులకు భరోసా కల్పించండి

- ఎమ్మెల్యే బోనెల కు వినతి

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి, మే 19: అంతర్జాతీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోడీ పొదుపు చర్యల్లో భాగంగా ఒక సంవత్సరం పాటు బంగారం కొనవద్దు" అని ఇచ్చిన ప్రకటన, స్వర్ణ కార్మికులకు తీరని నష్టం జరుగుతున్నదని, ఆర్థిక కుంగుబాటు లో ఉన్న స్వర్ణ కారుల జీవితాలు ఈమాట తో పెను ప్రమాదంలో పడ్డాయి అని పార్వతీపురం పట్టణ విశ్వకాహ్మణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బూరగాన రంగాచారి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర స్వర్ణ కారుల సంఘం పిలుపు మేరకు మంగళవారం పట్టణంలో స్వర్ణ కారుల సంఘం ఆధ్వర్యంలో బంద్ పాటించారు. అనంతరం ఈమేరకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా ఏర్పాటైన కార్పోరేట్ బంగారం దుకాణాలు, నోట్ల రద్దు, కరోనా వంటి పరిస్థితుల వలన స్వర్ణకారుల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని, దీనికి తోడుగా గౌరవ ప్రధానమంత్రి మోడీ "ఒక సంవత్సరం పాటు బంగారం కొనవద్దు" అని చేసిన ప్రకటన వలన. మా స్వర్ణ కార్మికులకు తీరని నష్టం జరుగుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు బాగుంటేనే మేము స్వర్ణకారులం బాగుంటాము.దాదాపు 20శాతం మంది బంగారం పని వదిలి వేరే కూలీలుగా ఆటో వారిగా అనేక వృత్తులకి మార్పు చెందారు.గత సంవత్సర కాలంగా బంగారం రూ.65వేలు లు ఉన్న 10 గ్రాముల బంగారం ధర, రూ. 1,60వేలు వరకు పెరిగి 80 శాతం మంది స్వర్ణ కార్మికులకు పనిలేక ఇబ్బందులు పడుతున్నాం. స్వతంత్రం వచ్చిన నుంచి మాకు రావల్సిన సంక్షేమ ఫలాలు మాకు అందడం లేదు కనుక రాష్ట్ర , కేంద్రం ప్రభుత్వాలు జాతీయ స్థాయిలో స్వర్ణకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయమని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా స్వర్ణకారుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాళ్ళకి న్యాయం జరిగేలా కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఆ సంఘం ఉపాధ్యక్షులు మారోజు ప్రకాష్ రావు, మార్కండేయులు, కార్యదర్శి కర్రి శ్రీనివాసరావు, నాయకులు కౌలూరు చంద్రమౌళి, పొట్నూర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టంలో డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమం

పార్వతీపురం (వీరఘట్టం) మనసులో మాట,మే 19: పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం పట్టణంలో ఈగల్ సెల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గౌరవ ఐజీపీ ఆకే రవికృష్ణ, ఐపీఎస్, ఈగల్ ఎస్పీ (ఆప్స్) ఎం. మహేశ్వర్ రాజు, ఈగల్ ఎస్పీ అడ్మిన్ కె. నాగేష్ బాబు, జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు "ఆపరేషన్ గరుడ", "సబ్‌స్ట్రైబ్ ఈగల్ సోషల్ మీడియా" కార్యక్రమాలను చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ఎస్ఐ జి. భాస్కరరావు, పోలీస్ సిబ్బంది ఎం. జగదీష్, ఎం. వెంకటరమణ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ యోగేందర్, వీరఘట్టం పోలీస్ స్టేషన్ ఎస్ఐ షణ్ముఖరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు. వీరఘట్టం టౌన్‌లోని బోగు గంగయ్య అండ్ సన్స్, కనూసా హాస్పిటల్ అండ్ ఫార్మసీ మెడికల్ షాపులను తనిఖీ చేసి, ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్ మరియు సంబంధిత రికార్డులను పరిశీలించారు.

అనంతరం మెడికల్ షాపుల యాజమాన్యం, ప్రజలతో కలిసి మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వలన శారీరక, మానసిక ఆరోగ్యంపై కలిగే ప్రభావాలు, యువత భవిష్యత్తుపై పడే దుష్ప్రభావాలను వివరించారు. అలాగే "ఆపరేషన్ చైతన్యం", "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్", "జాయింట్ ట్రైన్ ఆపరేషన్స్" కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు. గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వారు 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఎన్‌డీపీఎస్ చట్టాలపై అవగాహన కల్పిస్తూ, డ్రగ్స్ కేసుల్లో చిక్కుకుంటే జీవితంపై తీవ్ర ప్రభావం ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమం చివరలో మహిళలతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదాలు చేయించారు.

సమాజ సేవలో అగ్రగాములు ఆర్యవైశ్యులు

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 19 : న్యాయబద్ధమైన వ్యాపారం మార్గంగా ఎంచుకొని సేవా తత్పరతకు ప్రతీకలుగా, సమాజ సేవలో అగ్రగాములుగా ఆర్యవైశ్యులు ఉన్నారని విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం జిల్లా మహిళా విభాగ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ న్యాయమైన వ్యాపారంతో సంపదను సృష్టించి, ఆ సంపదను సమాజ శ్రేయస్సు కోసం అన్నదానాలు, విద్యాదానాల రూపంలో తిరిగి ఇచ్చే గొప్ప గుణం ఒక్క ఆర్యవైశ్యులకే సొంతమని కొనియాడారు. ఎక్కడ ఆకలి కేకలు వినిపించినా, అక్కడ 'అన్నసత్రం' ఏర్పాటు చేసి ఆకలి తీర్చే కరుణామయులు ఆర్యవైశ్యులని, వారి సేవాతత్పరత సమాజానికి నిరంతర వెలుగు అని అభివర్ణించారు .ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కె. జయశ్రీ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనం చేశారు. జయశ్రీ ధర్మ రక్షణ కోసం, ఆత్మగౌరవం కోసం అగ్ని ప్రవేశం చేసిన అమరమాత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి వారసులుగా, సమాజ హితమే తమ హితంగా భావించే వారే ఆర్యవైశ్యులు అని అన్నారు. జిల్లా మహిళా విభాగం అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సముద్రాల గిరిజ ప్రసన్న మాట్లాడుతూ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అడుగుజాడల్లో నడుస్తూ, శాంతి, అహింస, సత్యం, సన్మార్గాన్ని తమ జీవిత విధానంగా మార్చుకున్న ధన్యజీవులు ఆర్యవైశ్యులు అని తెలిపారు. మాటలో మర్యాద, చేతలో నిజాయితీ, వ్యాపారంలో నైపుణ్యం చూపిస్తూ దేశ ఆర్థిక ప్రగతికి తమదైన శైలిలో వెన్నుముకగా నిలిచే శ్రమజీవులు ఆర్య వైశ్యులు అని తెలిపారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి తో కలిసి జయశ్రీ మహిళా విభాగంతో ప్రమాణ స్వీకారం చేయించారు .అధ్యక్షురాలుగా సముద్రాల గిరిజా ప్రసన్న , కార్యదర్శిగా సంధ్య భారతి , కోశాధికారిగా గుడిస దివ్య , యువజన విభాగం అధ్యక్షులుగా వి కిరణ్ కుమార్ , కార్యదర్శిగా కె. సాయి కిషోర్, కోశాధికారిగా గ్రంధి కుమార్ రాజా బాధ్యతలు స్వీకరించారు. అధికార ప్రతినిధిగా ఉప్పల ఈశ్వరరావు నేతృత్వంలో జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బోండా రమేష్ , గుడిసె బాలకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా సంఘం జిల్లా శాఖ ప్రధాన సలహాదారు సముద్రాల గురు ప్రసాద్ వ్యవహరించారు.

300 కుటుంబాలు టీడీపీలో చేరిక

విజయనగరం, మే 19 (మనసులో మాట) : విజయనగరం పట్టణ పరిధిలోని నాల్గో డివిజన్ కు చెందిన వైసిపి పార్టీ నాయకులు కోరాడ రాజు, కోరాడ జయరాం ఆధ్వర్యంలో సుమారు 300 కుటుంబాలు మంగళవారం స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో వారికి తెలుగుదేశం కండువాతో టీడీపీలోకి ఎమ్మెల్యే అదితి ఆహ్వానించారు.

పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శనీయం

వి మాడుగుల మే 19 (మనసులో మాట).. మాడుగుల మండలంలోకామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శ నీయమనీ వ్యవసాయకార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె భవానీ పేర్కొన్నారు మంగళవారం ఆవురువాడలో సిపిఎం నిర్మాతల్లో ఓకరు దర్శజీవీ సుందరయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం భవానీ మట్లాడుతూ పీడిత ప్రజలు విముక్తి కోసం జీవితాన్ని త్యాగం చేసి ఉత్తర భారత దేశంలో పార్టీ నిర్మించి అనేక పోరాటాలు చేసిన వ్యక్తి సుందరయ్యని పేర్కొన్నారు ప్రజలు కోసం పిల్లలను వద్దు అనుకుని జీతం చివరి వరకు ప్రజలు కోసం జీవించిన గొప్ప వ్యక్తి చమసుందరయ్యని పేర్కొన్నారు అయిన అడుగు జాడల్లో నడవడానికి భవిష్యత్ లో ప్రజాఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఫేస్ యాఫ్ రెండు పూటలా పని విబిజిరామ్ ఫదకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు ఈకార్యక్రమంలో అదిక సంఖ్యలో కూలీలు పాల్గొన్నారు.

నేడు వడ్డాదిలో ఉచిత వైద్య శిబిరం

బుచ్చియ్యపేట, మే 19 (మనసు లో మాట): ఈనెల 20వ తేదీ బుధవారం వడ్డాది పాల కేంద్రం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని డాక్టర్ వడ్డి సత్యారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి విశాఖ నుండి వివిధ వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు హాజరవుతున్నారని, రోగులకు ఉచితంగా సాధారణ వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని ఆయన తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా విశాఖలో ఇంకా మెరుగైన వైద్యం అందిస్తారని ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సత్యారావు కోరారు.

వీధి సుబ్రహ్మణ్యం కి ఘన నివాళులర్పించిన గాజువాక శాసనసభ్యులు పల్లా

గాజువాక (మనసులోమాట)మే 19
వైకాపా అధికారం ఉన్నన్ని రోజులు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తుల హక్కులను కాలరాస్తూ. వారిని వేధించి. హత్యలు చేస్తూ పైసాచికమైన ఆనందం పొందిన పార్టీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. గాజువాక పార్టీ కార్యాలయంలో స్వర్గీయ వీధి సుబ్రహ్మణ్యం కు ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఎస్సీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన డ్రైవర్ కొడుక్కి శాసనసభ్యులుగా అవకాశం ఇస్తే వారికే ఆదర్శం అంటున్న వైకాపా నాయకులు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవర్ని హత్య చేసి వారి ఇంటికి డోర్ డెలివరీ చేశారని ఎద్దేవా చేశారు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండ తోనే ఎమ్మెల్సీ అనంత్ బాబు చేతిలో దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కాబడ్డాడని అన్నారు దళితుల హక్కులను కాల రాసిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని అన్నారు ఈ కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వంగలపూడి అప్పలరాజు అధ్యక్షులు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ టిడిపి రాష్ట్ర నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు. గాజువాక నియోజవర్గ టిడిపి ఎస్సీ నాయకులు రెట్టివాసు. ములకలపల్లి పెంటయ్య. జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సాకే రతన్ కాంత్ . జిల్లా మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షరాలు మల్లెపూల నిర్మల కుమారి,69వ టిడిపి అధ్యక్షులు అలమండ రాజు. మాజీ కార్పొరేటర్ లో మల్నీ ముత్యాల నాయుడు. రాజన్న రామారావు. రాష్ట్ర డైరెక్టరమొల్లి పెంటిరాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం మున్సిపాలిటీ 40 వార్డులుగా విభజన

ప్రకటన విడుదలైన వారం రోజులాగా సూచనలు అభ్యంతరాలు తెలపాలి - మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర

నర్సీపట్నం రూరల్, మే 19, (మనసులో మాట) : ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి నర్సీపట్నం పురపాలక సంఘం వార్డుల విభజన ప్రాథమిక ప్రకటనను మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర విడుదల చేశారు. నర్సీపట్నం పురపాలక సంఘం వార్డుల విభజన 28 వార్డుల నుండి 40 వార్డులకు పెంచడం జరిగిందని, వాటిపై ప్రకటన వెలువడిన తేదీ నుండి ఏడు రోజులలోగా మున్సిపాలిటీలోని నివాసితులు తమ సూచనలను తెలపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయంలో వ్రాతపూర్వకంగా అందజేయాలని కమిషనర్ సురేంద్ర ప్రజలను కోరారు.

మోదకొండమ్మ జాతరలో ఆకట్టుకున్న గిరిజన సంస్కృతి కళాప్రదర్శనలు

-భక్తి వేషాలు వేషధారణ

పాడేరు రూరల్ మే 19 మనసులో మాట.. పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ గిరిజన రాష్ట్ర జాతర సందర్భంగా నిర్వహిస్తున్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయ కళా ప్రదర్శనలు రెండో రోజు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొని గిరిజన సంప్రదాయాలను తిలకించారు. ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ నిషాంతి టి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన కళలు, సంస్కృతి పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని బ్రహ్మకుమారీస్ సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవలను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, పాడేరు ఐటీడీఏ మాజీ ప్రాజెక్టు అధికారి అభిషేక్, రాష్ట్ర సాంస్కృతిక కళలు మరియు సృజనాత్మకత అకాడమీ ఛైర్మన్ గంగులయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జాతర ముగిసే వరకు ఈ ప్రదర్శనలు భక్తులకు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ ఈ ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి అమ్మవారి కృపతో పాటు మానసిక ప్రశాంతతను పొందాలని కోరారు.

భారత కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఘన నివాళి

అచ్యుతాపురం మే 19 మనసులో మాట. కమ్యూనిస్టు గాంధీ గా పేరుగాంచి దక్షిణ భారత దేశ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా పూడిమడక పార్టీ శాఖ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి చేపల తాతయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్. రాము మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారని తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మందికి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష నాయకుడిగా పార్లమెంటుకి సైకిల్ మీద వెళ్లేవారని పిల్లలు పుడితే స్వార్థం వస్తుందని పిల్లలు లేకుండా తన జీవితాన్ని, ఆస్తిని ప్రజలకు అంకితం చేశారు నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు చర్యల పేరుతో పేదల పొట్టలు కొట్టి పెద్ద పెద్ద కార్పొరేట్లకు ప్రజల ఆస్తులను శ్రమను ధారపోస్తున్నారని వీటికి వ్యతిరేకంగా సుందరయ్య చూపినట్టి బాటలో ప్రజా పోరాటాలు ఉధృతం చేసి ప్రజలకు విద్య, ఉపాధి, వైద్యం వంటి మౌలిక సౌకర్యాలు కల్పించేలా ప్రజలను చైతన్య పరచాలని మత్స్యకారులకు ఉపాధి పోయేలా పరిశ్రమల వ్యర్థాలు సముద్రంలో కలుస్తుండటంతో సాంప్రదాయ వృత్తులు సాగడం లేదని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ తరులు తగ్గించాలని ,తీర ప్రాంతంలో భూములను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొండ్రపు సోము నాయుడు ,వాసుపల్లి సత్తయ్య, గనగళ్ల నూకరాజు, కృష్ణ, చోడిపల్లి అప్పారావు పాల్గొన్నారు.

జనగణన-2027పై రాష్ట్ర డైరెక్టర్ జె. నివాస్ సమీక్ష

95 శాతం ఎన్యూమరేషన్‌తో అల్లూరి జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం

పాడేరు రూరల్, మే 19 మనసులో మాట రాబోయే జనగణన-2027 ఏర్పాట్లు, ప్రస్తుత పురోగతిపై సెన్సస్ రాష్ట్ర డైరెక్టర్ జె. నివాస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల రెవెన్యూ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. తాడేపల్లిలోని కార్యాలయం నుంచి జరిగిన ఈ సమావేశంలో జనగణన ప్రక్రియను వేగవంతం చేయడం, క్షేత్రస్థాయి సమస్యలను అధిగమించడం వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జె. నివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జనగణన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మారుమూల, గిరిజన ప్రాంతాలు అధికంగా ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా 95 శాతం ఎన్యూమరేషన్ పూర్తి చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సవాలుతో కూడిన భౌగోళిక పరిస్థితుల్లోనూ ఉత్తమ ఫలితాలు సాధించినందుకు జిల్లా కలెక్టర్ నిషాంతి టి, జిల్లా రెవెన్యూ యంత్రాంగం, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మిగిలిన జిల్లాల అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి నిర్దేశిత గడువులోగా వంద శాతం జనగణన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల రెవెన్యూ అధికారులు, సెన్సస్ విభాగపు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

యూరియా వాడకం పై అవగాహన సదస్సు

గజపతినగరం మే 19 తేదీ (మనసులో మాట):- మండలంలో శ్రీరంగరాజుపురం గ్రామానికి చెందిన రైతులతో స్థానిక మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి పి నిర్మల యూరియా వాడకంపై మంగళవారం రైతు సేవ కేంద్రం వద్ద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వరి సాగులో మొదటి దఫా గా నత్రజని, భాస్వరం, ఫొటోస్ కలిపిన కాంప్లెక్స్ ఎరువులు వాడటం వల్ల మొక్కకి కావాల్సిన పోషకాలు అందుతాయని తెలిపారు. రెండవ దఫలో నానో యూరియా పిచికారి చేసుకోవాలి. నానో యూరియా వాడకం వలన 100% మొక్క ఎదుగుదలకు ఉపయోగకరంగా ఉంటుంది అని తెలియజేశారు. చిరు పొట్ట దశలో మూడో విడతగా యూరియా, ఫొటోస్ చేసుకోవాలి. లేదా మల్టీకే పౌడర్ ఎకరాకు కేజీ పిచికరి చేస్తూ కూడా రైతులకు ఎరువుల వాడకం లేకపోవడం ద్వారా 2000 రూపాయలు ఎకరాకు ఆధా అవుతుందని అన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట సాగు చేసే విస్తీర్ణం తెలుపుతూ ఆర్ఎస్కే సెంటర్లో వద్దు ఉన్న సిబ్బందితో మాట్లాడి సాగు దారుడు యొక్క వన్ బి ఆధారంగా యూరియా కార్డ్స్ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, గ్రామ పెద్దలు, పలువురు రైతులు పాల్గొన్నారు

సీఎం సహాయ నిధి తో ఆదుకోండి

అరకులోయ ప్రజాదర్బార్ లో సియ్యారి దొన్నుదొర కు మల్లం గుమ్మి జలపాతం లో మృతి చెందిన కుటుంబాల వినతి

అరకులోయ, మే 19 (మనసులో మాట): అరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండలం వాలాసి పంచాయతీకి చెందిన మల్లం గుమ్మి జలపాతంలో హుకుంపేట మండలం బూర్జ గ్రామపంచాయతీ జంబు వలస విద్యార్థులు గత ఏప్రిల్ 9న ఈత సరదాకు వెళ్లి మృతి చెందిన సాలెపు త్రిష తల్లిదండ్రులు (పొల్లుబుడ్డి కొండ)సాలెపు రత్నకుమారితల్లిదండ్రులు(గంగు, దేముడు)సాలెపు పవిత్ర తల్లిదండ్రులు(సుశీల సుందొర్) అరకులోయ నియోజకవర్గం కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ అరకులోయ ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర నివాసములో మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి సహాయనిధితో కుమార్తెలను కోల్పోయిన మా కుటుంబాన్ని ఆదుకోవాలని వినతిని సమర్పించారు. అందుకుగాను దొన్నుదొర స్పందించి కుమార్తెలను కోల్పోయిన మీ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయనిధి నుండి సహాయము వచ్చేలా నా వంతు కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. బూర్జ పంచాయితీ ఎంపిటిసి మజ్జిహరితో కలిసి ఫిర్యాదు చేసిన వారిలో చినబాబుమృతిచెందినకుటుంబానికి చెందిన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో 'జల'కళ..

- కుదిపిలో తాగునీటి పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

నెల్లిమర్ల, మే 19, మనసులో మాట; గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కష్టాలను శాశ్వతంగా దూరం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్పష్టం చేశారు. మండలంలోని సారిపల్లి పంచాయతీ పరిధి కుదిపి గ్రామంలో మంగళవారం 'జల జీవన్ మిషన్' పథకం ద్వారా నిర్మించిన తాగునీటి కుళాయిలు మరియు చేతి పంపుల పనులను ఆమె ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడారు

పల్లెల ప్రగతికి కూటమి ప్రభుత్వం

పెద్దపీట – పవన్ కళ్యాణ్ కృషి:

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో మారుమూల గ్రామాలకు సైతం నిరంతరాయంగా నిధులు అందుతున్నాయని ఎమ్మెల్యే కొనియాడారు. గ్రామీణ నీటి సరఫరా విభాగాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన జలాలు అందించేందుకు చేపట్టిన విప్లవాత్మక చర్యలు అభినందనీయమన్నారు.

నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉండకూడదు:

నియోజకవర్గంలో తాగునీటి సమస్య అనే మాటే వినబడకుండా, మౌలిక వసతులు కల్పించే వరకు విశ్రమించేది లేదని ఆమె హామీ ఇచ్చారు.

మహిళలకు అవగాహన:

నీటి వృధా వద్దు.. ఆరోగ్యం ముద్దు!

ఈ సందర్భంగా మహిళలతో ముచ్చటించిన ఎమ్మెల్యే, నీటి పొదుపుపై దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వం ఎంతో వ్యయప్రయాసలకోర్చి అందిస్తున్న ఈ శుద్ధి చేసిన నీటిని కేవలం తాగడానికి, వంటకు మాత్రమే ఉపయోగించాలని, పశువుల కడగడం వంటి ఇతర పనులకు వాడి వృథా చేయవద్దని సూచించారు. కలుషిత నీటి వల్ల వచ్చే డయేరియా, కలరా వంటి వ్యాధుల బారిన పడకుండా, నీటిని ఎల్లప్పుడూ మూతలున్న పాత్రల్లోనే ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చనమల్ల రమణ, అంబళ్ల అప్పలనాయుడు, పాలూరి భానుజీ, మజ్జి రామారావు, బి. ఆదినారాయణ, ఎస్. గోపాలమూర్తి, ఇడదేసి సాయి, కలిశెట్టి సీతారాం, కుదిపి, సారిపల్లి గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనకాపల్లి లో ఘనంగా సుందరయ్య వర్ధంతి కార్యక్రమం

అనకాపల్లి ప్రతినిధి, మే 19 (మనసు లో మాట): అనకాపల్లి కూరగాయలు మార్కెట్ లో మంగళవారం దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సిపియం పార్టీ మొట్టమొదటి జాతీయ ప్రధాన కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఎం సీనియర్ నాయకులు భీశెట్టి అప్పారావు తదితరులు నివాళు లర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శంకరరావు, గంటా శ్రీరామ్ మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టుగా, ఆదర్శనేతగా, అజాత శత్రువుగా పిలవబడే సుందరయ్య నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయుడన్నారు. పార్లమెంట్లో మొదటి ప్రతిపక్షనేతగా మన్ననలను పొందారన్నారు. ప్రజా సేవ కోసం పిల్లలే వద్దనుకున్న త్యాగజీవి. దేశంలో విలువలతో కూడిన రాజకీయాలకు తిలోదకాలిస్తున్న నేటి భూర్జువ పార్టీలు సుందరయ్య వంటి మహానేత నిరాడంబరతను, త్యాగనీతిని అలవర్చుకోవాలన్నారు. తన యావదాస్థిని పార్టీకి ఇచ్చి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన ఆదర్శమూర్తి. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపైన, మతోన్మాదానికి వ్యతిరేకంగాను, క్రింది స్థాయి ప్రజల్లో మరిన్ని పోరాటాలను విస్తృతంగా నిర్వహించడమే సుందరయ్యకు ఇచ్చే ఘనమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాళ్ల తేలయ్య బాబు,సుభాషిణి, అల్లు రాజు,గైపూడి నర్సింగరావు, సురేష్,ఈశ్వరరావు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

66వార్డు విభజన ప్రక్రియ పరిశీలించాలని వినతి

గాజువాక (మనసులోమాట)మే 19 గ్రేటర్ విశాఖలో కార్పొరేషన్ వార్డుల విభజనలో గతములో 66వ వార్డు, నేడు 90 వ వార్డుగా మ్యాపింగ్ జరిగిన విధానం చాలా తప్పుగా జరిగింది, వార్డు మూడు ముక్కలుగా ఎవరికి తోచిన వారే ఏ రకంగా మ్యాపింగ్ చేశారో, మరొకసారి అధికారులు పునరాలోచించేసుకోవాలి, ఎందుకంటే ఈ ఈ వార్డు గాజువాక నియోజకవర్గం అంతటికి వాణిజ్యసముదాయం కలిగిన వార్డు, ప్రాథమికంగా 2011 సెన్సెస్ ప్రకారంగా డ్రాఫ్ట్ చేయడం కరెక్ట్ కాదు, ప్రస్తుతం ఓటర్ ను పరిగణంలోకి తీసుకుంటే ప్రతి వార్డులో ఘనంగా పెరుగుతారు, దయచేసి ఇప్పటి ఈ సంవత్సరం సెన్సెస్, ప్రకారంగా తీసుకుని ప్రతి వార్డు (ఈస్ట్, వెస్ట్,నార్త్,సౌత్)ఒక ప్రక్రియగా, ఒక ప్రణాళిక బద్ధంగా తీర్చిదిద్దుతే భవిష్యత్తులో పరిపాలన సౌలభ్యం బాగుంటుందని, ఇప్పుడు జరిగిన ప్రక్రియ కరెక్ట్ కాదని వార్డు నాయకులుగా,ప్రతినిధులుగా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు (పల్లా శ్రీనివాసరావు)కి వివరించి, వార్డు ఇప్పటివరకు ఏ రకంగా ఉందో ఆ రకంగానే,ఉంచితే గతంలో ఉన్న (66 వ వార్డు ఇప్పుడు 90)అవార్డుగా, సరిపోతుంది పరిపాలనానికి సౌలభ్యంగా ఉంటుందని అధ్యక్షులు వారికి తెలియజేయడం జరిగింది, అధ్యక్షులు వారు సానుకూలంగా స్పందించి, ఇంకనూ వార్డులు,పెరిగే అవకాశం ఉంది సర్వేలో పునర ఆలోచన, చేసుకుంటున్నామని స్పందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గోమాడా వాసు, వార్డ్ క్లస్టర్ గూడుపు సత్యనారాయణ, వార్డు మైనారిటీ అధ్యక్షుడు, మహమ్మద్ భాష, వార్డు ట్రెజరర్ సీనియర్ నాయకుడు, లక్కోజి లక్ష్మణరావు, తదితరులు రాష్ట్ర అధ్యక్షులు ను కలిసినట్లు చెప్పారు.

ఆటో ప్రమాదంలో ఒకరి మృతి - పలువురికి గాయాలు

పాలకొండ, మే 19,మనసులో మాట : పాలకొండ పట్టణంనుండి వీరఘట్టంవెళ్లే రహదారిలోగల రాయల్ ఎన్ఫీల్డ్ షోరూమ్ సమీపంలో,మంగళవారం సాయంత్రం జరిగినప్రమాదంలో కొల్లూరి అప్పలరాము అనేవ్యక్తిమృతి చెందగా, పలువురు ప్రయాణికులకు గాయాలైనట్లు పాలకొండడివిజనల్ పోలీస్అధికారి ఎం.రాంబాబు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం స్థానికపోలీస్ స్టేషన్ లోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రమాదసంఘటన వివరాలను ఆయనపత్రికలకు వివరించారు. ఈమేరకు డిఎస్పి అందించిన వివరాల ప్రకారం, వీరఘట్టంమండలం తలవరంగ్రామానికి చెందినమృతుడు అప్పలరాము బట్టల వ్యాపారంచేసుకుంటూజీవిస్తున్నాడని, ప్రతిరోజులాగే సోమవారంకూడా వ్యాపారంనిమిత్తం పాలకొండవచ్చి తిరుగుప్రయాణంలో,ఆటోలో తలవరం గ్రామానికివెళ్తుండగా,ఎదురుగా వస్తున్న మరోఆటో నియంత్రణ కోల్పోయివచ్చి,అప్పలరాము ప్రయాణిస్తున్నఆటోను ఢీకొన్నట్లు ఆయన తెలిపారు. ఈసంఘటనలో అప్పలరాముతోపాటు, రెండుఆటోలలో ప్రయాణిస్తున్న కొందరుప్రయాణికులు తీవ్రగాయాలపాలయ్యారని ఆయనపేర్కొన్నారు. మృతునిభార్య గౌరీశ్వరమ్మఇచ్చిన ఫిర్యాదుమేరకు, దర్యాప్తునిర్వహిస్తున్నామని,అయితే ఎదురుగా వచ్చిఢీకొన్న ఆటోడ్రైవర్ తాలాడమోహనరావు అనేవ్యక్తి మద్యం మత్తులో వాహనాన్నినడుపుతూ, నియంత్రణ కోల్పోయి, ప్రమాదానికి కారకుడయినట్లు గుర్తించామన్నారు. ప్రమాద సంఘటనస్థలం నుండి క్షతగాత్రులను పాలకొండలోని ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తంతరలించగా, చికిత్స పొందుతూ, మోహనరావుమృతి చెందినట్లు డి.ఎస్.పి పేర్కొన్నారు. మృతుడికి ప్రమాదంలో చాతితోపాటు, కాలర్ బోన్ భాగాలలో,తీవ్రంగా దెబ్బతిని,అంతర్గత రక్తస్రావం జరగటంతో మృతిచెందినట్లు తెలుస్తుందని ఆయన చెప్పారు. ఈమేరకు కేసునమోదుచేసి,దర్యాప్తు చేస్తున్నామని, ప్రమాదానికికారకుడైన డ్రైవర్ను సోమవారం రాత్రి11గంటల సమయంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈసమావేశంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆమిటిప్రసాదరావు, ఎస్సై డోల వెంకన్న స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కాగిత రాయపురాజు గొలుసుకట్టు చెరువుకు మహర్దశ

- రూ. 9 లక్షలతో అభివృద్ధి పనులు

నక్కపల్లి, మే 19 (మనసులో మాట) : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న జలధార - జలహారతి కార్యక్రమంలో బాగంగా మండలంలో కాగిత గ్రామంలో రాయపురాజు గొలుసుకట్టు చెరువుకు మహర్దశ పట్టింది. ఈ చెరువులో పూడిక తీత పనులు మాత్రమే కాకుండా సమగ్రంగా అభివృద్ధి చేసి చెరువు సామర్థ్యం పెంపుదలకు అధికారులు విశేష కృషి చేస్తున్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణణ్ ఆదేశాల మేరకు తొమ్మిది లక్షల రూపాయల వ్యయంతో జరుగుచున్న చెరువు అభివృద్ధి పనులను మంగళవారం మండల పరిషత్ పరిపాలనాధికారి డి. సీతారామరాజు పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన ఉపాధి హామీ పథకం సిబ్బందికి, కూలీలకు పలు సూచనలు చేశారు. ఏళ్ల తరబడి రాయపురాజు చెరువులో పూడికతీత పనులు చేపట్టక పోవడం వలన చెరువులో పూడిక పేరుకుపోయి నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా సాగునీరందక ఆయుకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకంలో బాగంగా 215మంది కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు చెరువులో పేరుకుపోయిన 1200క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించారు. అదే విదంగా చెరువుగట్లకు రక్షణ చర్యలు చేపట్టి పటిష్టం చేయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచారు. ఫలితంగా 120 ఎకరాల ఆయకట్టుకు నిరాటంకంగా సాగునీరందడంతో పాటు వ్యసాయ బోర్లలో నీటిమట్టం పెరుగుతుందని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అక్రమ పెట్రోల్ డీజిల్ అమ్మకం

నిద్రమత్తులో అధికార యంత్రాంగం- సంబంధిత అధికారుల చోద్యం

అనంతగిరి మే 19 (మనసులో మాట) అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో నలు మూలలో ఎక్కడ చూసినా అక్రమ వ్యాపారాల పెట్రోల్ డీజిల్ అమ్మకం పట్టించుకోని అధికార యంత్రాంగం ఇది అధికారుల చోధ్యానికి నిదర్శనం అక్రమ పెట్రోల్ డీజిల్ అమ్మకాలు నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి లైసెన్స్ లేకుండా విచ్చలవిడిగా నడిరోడ్డుపై బొటల్లతో (బేరల్) కేన్లతో దర్శనమిస్తున్నాయి సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంవలన వ్యాపారస్తులదే ఇష్టరాజ్యం హెచ్ పి సి ఎల్ ఇండియన్ భారత్ వంటి బంకులలో పెట్రోల్ రూ ధర 109 .18 పైసలు డీజిల్ రూ ధర 96.95 పైసలు ఉండగా అక్రమ వ్యాపారులు పెట్రోల్ ధర రూ 130 నుండి 140 డీజిల్ ధర రూ 120 నుండి 130 రూ అధిక ధరలకు అమ్ముకొని దర్జాగా లాభాలు అర్జిస్తున్నారు ఇటువంటి తరుణంలో సాధారణ వినియోగదారుల నుండి నిలువు దోపిడీకి పాల్పడడం జేబులు చిల్లులు పడడంతో కష్టార్జితమంతా వ్యాపారుల చేత కట్టబెట్టడం దారుణమని పలువురు వాహన చోదకులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు అంతర్జాతీయ యుద్ధాల కారణంగా సకాలంలో పెట్రోల్ బంకులలో నిలువ ఉండకపోవడంతో ఆసరాగా తీసుకున్న కొంతమంది వ్యాపారస్తులు కొన్ని వందలాల లీటర్లు ముందస్తుగా తీసుకుని గోప్యంగా నిలువ ఉంచుకొని సామాన్య ప్రజల నుండి వ్యాపార నేపంలో కాసులు అర్జిస్తున్నరు అక్రమ అమ్మకాలు నిబంధనలకు విరుద్ధమని తెలిసికూడా అమ్ముతున్నారంటే అధికారుల అండ దండా ఉండక తప్పదని పలు అనుమానాలు వెలువెత్తుతున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజల ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా అఖిలపక్ష పార్టీలు నిరసన ధర్నా రాస్తారోకోలు చేస్తుంటే వ్యాపారస్తులకు ఏమాత్రం పట్టడం లేదు అక్రమ వ్యాపారస్తులు ఎవరికి వారే వ్యాపార మత్తులో మునిగితేలుతున్నారు ఇటువంటి పరిస్థితుల్లో సంబంధిత అధికారులు మామూలు మత్తు వదిలి బంకులలో నిబంధనలు పాటిస్తూ ప్రైవేటు వ్యాపారస్తులకు కేన్లలో డ్రమ్ములో (బేరల్) అధిక ఇంధనం ఇవ్వకుండా అక్రమ వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయించకుండా శాఖపారమైన చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు

ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించిన కమిషనర్

విజయనగరం టౌన్, (మనసులో మాట) మే 19 : క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విజయనగరం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి నగరంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఇంటింటి చెత్త సేకరణ ఏవిధంగా జరుగుతుందన్న విషయమై స్థానికులను ఆరా తీశారు. చెత్త సేకరణ లో ఎటువంటి లోటుపాట్లకు తావివ్వరాదని చెప్పారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్నట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. శత శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. అనంతరం కాలువలలో పూడిక తీస్తున్నారా లేదా అన్నది గమనించారు. మురికినీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఆ తర్వాత అన్న క్యాంటీన్ ను సందర్శించారు. ఆహారం స్వీకరించే పాత్రలు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అన్నది గమనించారు.

నేడు ప్రజా ఫిర్యాదు వేదిక

- హాజరుకానున్న ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్

డుంబ్రిగుడ, మే 19 మనసులో మాట: మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ప్రజా ఫిర్యాదు వేదికను నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తహసీల్దార్ త్రివేణి తెలిపారు మండల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంతి హాజరయ్యి అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు. ఉదయం పది గంటలకు వేదికను నిర్వహిస్తున్నామని అన్నీ శాఖల అధికారులు రికార్డులతో సమావేశానికి హాజరవ్వాలన్నారు. గిరిజన ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

డుంబ్రిగుడ, మే 19, మనసులో మాట: పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెంపుతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు నిత్యావసర సరకుల ధరలు పెరిపోవాల్సి న పరిస్థితి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఏర్పడిందన్నారు. ఆకాన్నంటుతున్న నిత్యావసర ధరలతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆ సంఘం నాయకులు డొంబబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఆర్థిక భరోసా కల్పించాలి

అరకులోయ టీడీపీ ఇన్‌చార్జ్ దొన్ను దొరకు బాధిత కుటుంబాల వినతి

హుకుంపేట మే 19 మనసు మాట.. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ మంజూరు చేసి నిరుపేద గిరిజన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని బాధిత కుటుంబ సభ్యులు అరకులోయ టీడీపీ ఇన్‌చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొరకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. అనంతగిరి మండలం వాలసి గ్రామపంచాయతీ పరిధిలోని మల్లంగుమ్మి జలపాతంలో ఏప్రిల్ 9, 2026న ఈతకు వెళ్లిన జుంబువలస గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల్లో సాలెపు త్రిష, సాలెపు పవిత్ర, సాలెపు రత్నకుమారి ఉన్నారు. మృతుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. హుకుంపేట మండలం జుంబువలస గ్రామానికి చెందిన ఈ గిరిజన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అరుకు టీడీపీ ఇన్చార్జి ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నివేదిక సమర్పిస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్జ గ్రామ పంచాయతీ ఎంపీటీసీ మజ్జి హరి చిన్నబాబు, మృతుల తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

హోటల్ నుండి వస్తున్న వ్యర్థాలను తొలగించక పోతే

హోటళ్లను మూసివేయాలని తీవ్రంగా హెచ్చరించిన కమీషనర్

బొబ్బిలి, మే 19(మనసు లో మాట) కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో డి.ఎస్.పి ఆఫీసు రోడ్డు, దేశతల్లి ఆలయం రోడ్డు మరియు వెలమ వారి వీధి రోడ్డు ఏరియాలలో మంగళవారం పర్యటించారు. డి.ఎస్.పి ఆఫీస్ రోడ్డులో కాలువలలో సిల్టు తొలగించాలని, రోడ్డుకు రెండు వైపులా చెత్తలను తొలగించాలని ఆదేశించారు. దేశ తల్లి ఆలయం వద్ద ఉన్న కాలువ బ్లాకు క్లియర్ చేయించాలని ఆదేశించారు. వెలమ వారి వీధిలో వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు బొమ్మ వద్ద ఉన్న రెండు హోటల్లో వలన కాలువ బ్లాక్ అయి దుర్గంధం వ్యాప్తి చెందుతూ ఉండడంతో సదరు హోటళ్లను పరిశీలించి ఎప్పటికప్పుడు వారి హోటల్ నుండి వస్తున్న వ్యర్థాలను తొలగించాలని వాటి వలన వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉందని ఈ దుర్గంధం ఇలాగే వ్యాప్తి చెందితే హోటళ్లను మూసివేయాలని తీవ్రంగా హెచ్చరించారు.

రేడియో వింటూ విజ్ఞానం వినోదం అందిపుచ్చుకున్నా జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి

విశాఖ ఎంవిపి కాలని, మే 19, (మనసులో మాట).. ఆకాశవాణి 90 ఏళ్ల మనుగడతో బహుజనం హితం కోరి నడుస్తున్న గొప్ప వ్యవస్థ అని జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి పేర్కొన్నారు. 90 వసంతాల ఆకాశవాణి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం తలపెట్టిన వాక్తాన్ ను జేసి విద్యాధరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ క్రమశిక్షణకు నిబద్ధతకు రేడియో అద్దంలాంటిదని అన్నారు. చిన్నప్పటి నుండి తాను కూడా రేడియో వింటూ పెరిగానని చెప్పారు. రేడియో వింటూ జీవితాల్ని ఉన్నతంగా మలచుకునే వీలుందన్న ఆమె మా అమ్మ తో పాటూ తమ కుటుంబం అంతా రేడియో అభిమానులమేఅన్నారు. 90 వసంతాల ఆకాశవాణి ఉత్సవాలలో భాగం అయ్యేందుకు స్వయంగా తాను తన మాతృమూర్తి ఇతర కుటుంబ సభ్యులు తో పాటు వాక్తాన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నానని అన్నారు. ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్, రీజినల్ ఛానెల్ మేనేజర్ ఆర్. హర్షలత మాట్లాడుతూ 32 ఏళ్ల నా ఆకాశవాణి ఉద్యోగ జీవితం లో 90 వసంతాల ఆకాశవాణి ఉత్సవం నిర్వహించే అవకాశం అదృష్టం అన్నారు. ఎందరికో ప్రత్యక్షం గా పరోక్షంగా స్ఫూర్తిదాయకంగా ఉన్న రేడియో ఎప్పటికీ ఇదే ప్రమాణాలతో విలసిల్లుతోంది అన్నారు. రేడియో ప్రతిష్ఠ మరింత పెరిగేలా జన బాహుళ్యానికి మరింత చేరువ చేస్తామన్నారు. డైరెక్టర్ ఇంజనీరింగ్ జె. కృష్ణారావు , డిప్యూటీ డైరెకర్ ఇంజనీరింగ్ బి . వేణు లు మాట్లాడుతూ వందేళ్ల ఉత్సవం కూడా మరింత జనరంజకంగా శ్రోతలకు చేరువగా మంచి కార్యక్రమాలను నాణ్యత తో అందించి నిర్వహిస్తామన్నారు. కార్యక్రమ విభాగాధిపతి పి.వి. రాంగోపాల్ మాట్లాడుతూ ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం లో విభిన్న కార్యక్రమాల రూపకల్పనతో అంతులేని సంఖ్యలో శ్రోతల ను సంపాదించుకున్నామన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ ప్రోగ్రామ్స్ కె. ఇందిర మాట్లాడుతూ 90 వసంతాల ఆకాశవాణి ప్రయాణం లో భాగస్తులైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆకాశవాణి కార్యనిర్వాహకులు సంఘమిత్ర, ఎన్. సుధాకరరెడ్డి, తేతలి దిలీప్ కుమార్ రెడ్డి, సీనియర్ అనౌన్సర్ రాంభట్ల నృసింహ శర్మ, క్యాజువల్ అనౌన్సర్ లు, పలువురు న్యూస్ రీడర్ లు, రేడియో జాకీలు, బ్రాడ్కాస్ట్ అసిస్టెంట్లు వివిధ విభాగాల అధిపతులు ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి బంగ్లా ఎదురుగా సిరిపురం కూడలిలో ఉన్న ఆకాశవాణి కేంద్రం వద్ద ప్రారంభమైన 90 వసంతాల ఆకాశవాణి సంబరాల వాక్తాన్ పాండురంగ పురం, బీచ్ రోడ్, ఎన్టీఆర్ విగ్రహం, రామ కృష్ణ మిషన్ మీదుగా సాగి ఆకాశవాణి కేంద్రం వద్ద ముగిసింది.

అరకు కాఫీ పంటను మరింత విస్తృతం చేస్తాం

కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు శెట్టి రాజు

అనంతగిరి. మే 19 మనసులో మాట అల్లూరి జిల్లా అనంతగిరి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో కాఫీ పంటను మరింత విస్తృతం చేస్తామని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు శెట్టి రాజు అన్నారు. ఆయన మంగళవారం నాడు అనంతగిరి మండలం హెక్టాగూడ గ్రామంలో పర్యటించి కాఫీ నర్సరీ మొక్కలను సందర్శించారు. అనంతరం రైతుల సమస్యలపై ఆరా తీయగా గత ఎనిమిది సంవత్సరాల నుంచి తుప్పలు గుంతకల్వలు, బెంచ్ కటింగ్,మల్చింగ్,బుష్కులేరింగ్,లైన్ మార్కింగ్ 7 అడుగుల గుంతలు తవ్వడం,గుంతకప్పడంమొక్కలు నాటడం, ఫ్రెంచి టెర్రసింగ్ వంటి పనులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం నేటికీ అందడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండలం హార్టికల్చర్ కన్సల్టెంట్ ఈశ్వరరావు తో కలిసి మొక్కల పాలిథిన్ కవర్లను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 750 ఎకరాలతో ప్రారంభమైన కాఫీ పంట నేటికీ 14000 ఎకరాలకు సాగుబడి జరుగుతుందని అందులో 7500 ఎకరాలలో కాఫీ దిగుబడి కొనసాగుతుందని తెలిపారు. 2026- 27 సంవత్సరం సంబంధించి మరో 750 ఎకరాలు సాగులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్కొక్క ఎకరానికి 1000 పాలిథిన్ కవర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇదివరకు సాగులో ఉన్న పాత తోటలకు ఎకరాకు 450 కాఫీ పాలిథిన్ కవర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కాఫీ దిగుబడి తర్వాత ట్రాన్స్ ప్లాంటింగ్ విధానం ద్వారా రైతులు పంటను అమ్ముకోవచ్చని మండలంలోని వేల ఎకరాల్లో కాఫీ పంట దిగుబడి కొనసాగుతున్న కనీసం పూర్తిస్థాయి కార్యాలయం లేదని అలాగే పూర్తిస్థాయి సిబ్బంది లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే కాఫీ సమస్యల కోసం కలెక్టర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఆయన తెలిపారు కార్యక్రమంలో కాఫీ లైజెన్ వర్కర్లు అప్పన్న,మోహ్య, సీతారం, రాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేలో పార్వతీపురం మన్యం జిల్లా ముందంజ

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 19 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీసర్వేలో పార్వతీపురం మన్యం జిల్లా ముందంజలో ఉందని సిసిఎల్ఎ జి. జయలక్ష్మి కితాబిచ్చారు. రాష్ట్రంలో భూ రికార్డులు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఖాతాల సవరణ పురోగతిపై సిసిఎల్ఎ అమరావతి నుండి మంగళవారం జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ డా ఎన్.ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. డిజిటల్ కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమావేశంలో జిల్లాల వారీగా ఉన్న మొత్తం గ్రామాలు, ఖాతాల సంఖ్య, ముద్రణకు సిద్ధంగా ఉన్న రికార్డులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. భూ రికార్డుల ముద్రణ ప్రక్రియలో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా 94.71% తో నిలిచి అత్యుత్తమ ప్రతిభను కనబరిచిందన్నారు. ఈ జిల్లా ముద్రణ ప్రక్రియలో వేగంగా దూసుకుపోతున్నాయన్నారు. వెనుకబడిన జిల్లాలు పనులు పురోగతికి ప్రణాళికలు చేసుకొని వేగవంతం చేయాలన్నారు. రికార్డులు ఇంకా పూర్తి స్థాయిలో ముద్రణకు సిద్ధం కాకపోవడానికి గల ప్రధాన కారణాలను విశ్లేషించారు. రాష్ట్రవ్యాప్తంగా 80తం కంటే ఎక్కువ పురోగతి సాధించిన 346 గ్రామాల్లో త్వరితగతిన ముద్రణ పూర్తి చేయాలని, అలాగే 60 నుండి 80 శాతం మధ్యలో ఉన్న 133 గ్రామాల్లోని లోపాలను వెంటనే సరిదిద్ది రికార్డులను ముద్రణకు అనుకూలంగా మార్చాలని కలెక్టర్లను ఆదేశించారు. పెండింగ్ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాస్ పుస్తకాలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో పార్వతీపురం, పాలకొండ ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యపాలెంలో మత్స్యకారులతో ప్రగడ సమావేశం

రాంబిల్లి మే 19 మనసులో మాట.. రాంబిల్లి మండలం వెంకయ్యపాలెం గ్రామంలో మత్స్యకార సేవ పథకం నేపథ్యంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు మంగళవారం మత్స్యకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. గతంలోనూ ఈ సహాయం అందించామని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ.262 కోట్లను మత్స్యకార సేవ పథకం కింద విడుదల చేశారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనున్నట్లు వెల్లడించారు. త్వరలోనే బోట్లకు, వలలకు, ఇతర పనిముట్లకు కూడా సహాయం అందజేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మత్స్యకారులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తోందని, సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లాలం భరత్, రాంబిల్లి పీఏసీఎస్ చైర్మన్ ఎరిపెల్లి చిట్టిబాబు, క్లస్టర్ ఇన్‌చార్జి చోడపల్లి సత్యనారాయణ, లాలం తాతబాబు, సూరడ అప్పలరాజు, చెల్లూరి నూకరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు చెల్లూరి ఆనంద్, చింతకాయల కాశీరావు, మైలపల్లి బంగారు చిట్టి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు, తరలింపు జరిపితే

కఠిన చర్యలు

- గంట్యాడ తహసిల్దార్ నీలకంఠేశ్వర రెడ్డి

గంట్యాడ, మే 19 (మనసులో మాట): గంట్యాడ మండల పరిధిలో ఉన్న గ్రామాలలో ఎవరైనా సరే అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపినా, మట్టిని అక్రమంగా తరలించినా సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, మంగళవారం గంట్యాడ లో తహసీల్దార్ నీలకంఠేశ్వర రెడ్డి హెచ్చరించారు. గ్రామాలలోని చెరువులు, ప్రభుత్వ స్థలాలలో మట్టిని అక్రమంగా తవ్వినా, తరలించినా సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు మట్టి తరలించే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. గ్రామాలలో అక్రమంగా మట్టి తవ్వకాలు, తరలింపు జరగకుండా పటిష్ట నిఘాను పెట్టాలని సిబ్బందికి ఆదేశించినట్లు తహసీల్దార్ నీలకంఠేశ్వర రెడ్డి పేర్కొన్నారు.

పెట్రోల్ డీజిల్ రేట్లపై వైసిపి డ్రామాలు ఆపితే మంచిది

- మునగపాక మండల జనసేన నేత మొల్లేటి వెంకట భోగేశ్వర రావు హితవు

మునగపాక, మే 19, మనసులో మాట
రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు అనేక చోట్ల పెట్రోల్ పెంపు పై నిరసన లు ధర్నా లు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనమని జనసేన నేత ముల్లేటి వెంకట భోగేశ్వర రావు ఎద్దేవా చేశారు. పెట్రోల్ కొరత, లేదా, పెరుగుదల, అంశాలు పై ప్రస్తుతం పరిస్థితి ప్రపంచ వ్యాప్తంగా, రెండు దేశాలు, ఆధిపత్య పోరులో , ప్రపంచవ్యాప్తంగా ఎగుమతులు దిగుమతులు, నిలుపుదల వలన, పెట్రోల్ విషయంలో మిగతా విషయంలో, కొంత ఇబ్బంది వాతావరణ ము, కలిగి ఉండినప్పటికీ, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సమయస్ఫూర్తి తో, దేశ రక్షణ, సమయపాలన, పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరత లేకుండా చేసి దేశానికి ఎంతో మేలు చేస్తున్నారని, కొన్ని దేశాల్లో పెట్రోల్ డీజిల్ రేట్లు ఈ వైసీపీ నేతలు గమనించినట్లయితే ఇలాంటి డ్రామాలకు వైసిపి సిగ్గుతో తలదించుకుంటుందని ఆయన అన్నారు. దేశ అభివృద్ధిని ముందు తీసుకోవడంలో,, మోడీ మరియు, మన రాష్ట్రంలో కూ టమీ ప్రభుత్వం,

రాష్ట్రాలకు అనేకమైనటువంటి ఇండస్ట్రియల్ తీసుకొచ్చి, నిరుద్యోగ సమస్య తీరుస్తూ, రాష్ట్ర అభివృద్ధికి శత విధాలుగా ప్రయత్నం చేస్తూ,, ఉన్నా కూటమి,ప్రభుత్వం వారికి అభినందనలు తెలియజేయాల్సింది పోయి కుహనా రాజకీయాలు చేస్తున్నారని భోగి ఆరోపించారు. వైఎస్ఆర్సిపి నాయకులు.. ఆటోలకి తాడు కట్టి లాగడం,, వలవ అక్కడ అమెరికా, ఇరాన్ అధ్యక్షులు అధ్యక్షులు కనికరించడని, వైఎస్ఆర్సిపి నాయకులు గమనించాలి,కూటమి ప్రభుత్వాన్ని నిందించడం,, అజ్ఞానంతో కూడుకున్న పనిఅని, దీన్ని వైసిపి వాళ్ళు గమనించుకోవాలని,, ఒకపక్క ప్రపంచంలో యుద్ధాలు జరుగుతూ ఉంటే,, రాష్ట్రవ్యాప్తంగా, ధర్నాలు నిరసనలు తెలియజేయడం అజ్ఞానంతో కూడినదని భోగేష్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాను..
ప్రపంచంలో ఒక పక్క యుద్ధాలు జరిగినా, మనకి పెట్రోల్ డీజిల్ సకాలంలో అందిస్తు, ముందస్తుగా, బంగారాలు ఆభరణాలు కొనొద్దని,, కాబోయే రోజులు ధరలు తగ్గుతాయని,, ముందస్తుగా గా మోడీ తెలియజేయడం దీని కనుగుణంగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు కార్లు వదిలి సైకిల్ పై కార్యాలయానికి వెళుతున్నారంటే వారిని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని, రాష్ట్రవ్యాప్తంగా బైకుల్లో ర్యాలీగా వెళ్లి నిరసనలు తెలియజేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు.

కామ్రేడ్ సుందరయ్య 41 వ వర్ధంతి

అరకులోయ, మే 19 (మనసులో మాట): అరకులోయ నియోజకవర్గం అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయితీ దాబుగూడ గ్రామంలో కామ్రేడ్ సుందరయ్య 41 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.
కామ్రేడ్ సుందరయ్య 41వ వర్ధంతి పురస్కరించుకొని అరకు లోయ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గెమ్మెలి చిన్నబాబు అధ్యక్షతనదాబుగుడ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి.అప్పలనరస పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అప్పల నరస మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న ఖనిజాలు ఆదివాసుల హక్కుల చట్టాలు నిర్వీర్యం కాకుండా నిరంతరం కృషి చేస్తున్న ఎర్రజెండా తోనే ఆదివాసులకు రక్షణ ఉంటుందని అన్నారు . ఆదివాసులకు ఎర్రజెండా అవసరమని దాబుగుడ ఆదివాసి గిరిజనులు పార్టీ లో పనిచేయడానికి ఆసక్తి

చూపుతున్నారన్నారు.
సుందరయ్య సంపన్న కుటుంబానికి చెందిన వారు అయినప్పటికీ సుందరయ్య తన జీవితంలో బుడుగు బలహీన వర్గాల కోసం అంటరానితనం నిర్మూలనకు కోసం అందరికి కూడు,గూడు,బట్ట కావాలని మహిళలకు రక్షణ సమానత్వం స్వేచ్ఛ కావాలని నిరంతరం కృషి చేశారన్నారు.దున్నే వాడిదే భూమి అన్న నినాదంతో విరోచిత పోరాటలు నిర్వహించారని సుందరయ్య ఆస్థి పేద ప్రజలకు పంచి పెట్టిన ఘనత కమ్యూనిస్టు పార్టీ నిర్మాత సుందరయ్యకే దక్కుతుందన్నారు.స్వంత ప్రయోజనం కంటే ప్రజల ప్రయోజనాలే మిన్నాగ భావించి తను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసారని మనమంతా సుందరయ్య బాటలో ప్రయాణం చేస్తూ మన ప్రాంత అభివృద్ధికి కోసం ఆదివాసులు ఐక్యంగా ఎర్ర జెండా నీడలో భవిష్యత్తులో పోరాటం చేయాలని అప్పలనర్స పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, పంచాయతీ నాయకులు చిట్టెం నాయక్ గురు మూర్తి, పాంగి.నాని బాబు, సి హెచ్ కెసిబో,కె.చిట్టిబాబు, దాబుగుడ గ్రామస్తులు కె.విజయ్,సన్యాసిరావు, బి.సుబ్బారావు .బి.సన్యసిరావు ,బి.ఆనంద్,కె.ఆనంద్ కుమార్,బి ప్రేమ్ కుమార్,బి.శ్రీను, బి.బాస్కరావు, డొంబు,బి.విజయలక్ష్మి,కె.శివ, బి రమేష్, బి.రూబి,బి.బుజ్జిబాబు, కె.శిరిష,బి. కాజల్ ,బి.నందిని, బి.శాల్మి, బి.పూల్మ్,బి.లక్ష్మి, బి.లింగో తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ ఫిర్యాదులలో అలసత్వం వద్దు

- పోలీసు పరిష్కార వేదికకు 120 ఫిర్యాదులు..

విశాఖపట్నం, మనసులోమాట, మే 19: ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండని పోలీసు కమీషనర్ డాక్టర్ శంఖబ్రాత భాగ్చి పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ఈ మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నగర పోలీసు కార్యాలయంలో సోమవారం సాయంత్రం వరకు నిర్వహించారు. పి జి ఆర్ ఎస్ లో నగర పరిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను సి.పి. స్వయంగా స్వీకరించి, వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా

కల్పించారు. ప్రతి ఫిర్యాదుపై సంబందిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో సత్వర చర్యలు తీసుకోవాలని, పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే ప్రతి పిర్యాదు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర సబ్ డివిజన్ ఏ.సి.పి లు, సీఐలు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 120 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేశారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి, సివిల్ కేసులకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్టు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

మాకు ఉపాధి కల్పించండి మోడీజీ

- స్వర్ణకార వర్కర్స్ సంఘం విన్నపం - గత ఏడాది రూ. 65 వేలు ఉన్న బంగారం
- గత కొన్ని రోజులుగా బంగారం అమాంతంగా పెరిగి రూ. లక్ష 65 వేలకు చేరింది
- బంగారం పెరగడంతో స్వర్ణకార కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు - మాకు ప్రభుత్వ పథకాలను అమలు చేయండి.

నర్సీపట్నం ,మే 19 (మనసులో మాట) కళాత్మకంగా బంగారంతో ఎన్నో డిజైన్లు చెక్కిన స్వర్ణకార వృత్తి రోజురోజుకు అంతరించిపోతున్నదని శ్రీ కామాక్షి స్వర్ణకార వర్కర్స్ సంఘం అధ్యక్షులు చిట్టి మోజు రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చిట్టి మోజు రమేష్ మాట్లాడుతూ ఉపాధి లేక స్వర్ణకారులు ఉపాధి వృత్తికి దూరమవుతున్నారని వాపోయారు. రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు స్వర్ణకారులనూ ఆదుకుని స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని విన్నమించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రజలను ఒక సంవత్సరం పాటు బంగారం కొనద్దని ప్రకటన చేయడంతో స్వర్ణకార కార్మికులకు తీరని నష్టం జరుగుతుందని తెలిపారు. కార్పోరేట్ వ్యవస్థ, నోట్ల రద్దు, కరోనా సంక్షోబాలు వల్ల మా కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని వాపోయారు.

గత సంవత్సర కాలంగా బంగారం రేటు రూ. 65 వేలు ఉండగా ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ఇప్పుడు రూ. లక్ష 60 వేల రూపాయలు వరకు పెరగడంతో 80 శాతం మంది స్వర్ణ కార్మికులకు పని లేక ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. మాకు రావాల్సిన సంక్షేమ ఫలాలు మాకు అందడం లేదని , రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెల్ఫేర్ కేంద్ర ప్రభుత్వం నుంచి వృత్తి భద్రత భవిష్యత్తు కోసం జాతీయ స్థాయిలో స్వర్ణకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయమని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విశ్వకర్మ యోజన పథకాలలో స్వర్ణకారులకు మరింత లబ్ధిచేకూరే విధంగా మార్పులు చేసి, వడ్డీ లేని సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కామాక్షి స్వర్ణకార వర్కర్స్ సంఘం సెక్రెటరీ. కొప్పోజు నూకరాజు , ఉపాధ్యక్షులు మారోజు శివాజీ , కోశాధికారి. లక్కోజు రమేష్ సంఘ పెద్దలు.పూడి సత్యనారాయణ ,గోపాసిన మహేష్ ,నవర అప్పారావు. మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ దుర్గమాంబ పండుగ మహోత్సవాలు

విశాఖపట్నం, మనసులోమాట,, మే 19: స్థానిక 54వ వార్డులో కొలువై ఉన్న రెడ్డి కంచరపాలెం గ్రామ దేవత శ్రీ దుర్గ మాంబ అమ్మవారి వార్షిక పండుగ మహోత్సవములు ఆ గ్రామ శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రెడ్డి కంచరపాలెం, గొల్ల కంచరపాలెం, తుమ్మడిపాలెం, గజపతి నగర్, మరియు పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర, గాజులు, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి గణబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా శ్రీరామ సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యేలకు శాలువాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని, సమాజం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 57వ వార్డు అధ్యక్షుడు పెంటకోట అజయ్ బాబు, 54వ వార్డు అధ్యక్షులు కార్తీక్ కుట్ట, అలాగే 54, 57 వార్డుల బిజెపి అధ్యక్షులు రాంబాబు, మహేంద్ర, గిరి రాజు, శివారెడ్డి, రాంప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు రద్దు చేయాలి

- ఎన్ఎఫ్ఐఆర్‌టిడబ్ల్యూ జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు జి వామనమూర్తి డిమాండ్

విశాఖపట్నం, మనసులోమాట, మే 19: కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిన డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే రద్దు చేయాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఎన్ఎఫ్ఐ ఆర్ టి డబ్ల్యూ జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు జి వామనమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మకరపాలెం ఆటో స్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐ ఓ సి హెచ్ పి సి ఎల్, భారత పెట్రోలియం ఆయిల్ కంపెనీలు ఏకమై ధరలు పెంచి వాహనదారులు జేబులు కొడుతున్నారని మండిపడ్డారు. అడ్డు అదుపు లేకుండా డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరల పెంచే ఆయిల్ కంపెనీలపై కేంద్ర ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో డీజిల్, పెట్రోలు, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల మందికి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తామని, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు బ్యాంక్ అకౌంట్ లో వేస్తామని చెప్పి 13 సంవత్సరాలు దాటిన, ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారాలు వేస్తూ బడ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచి పెడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 37 సార్లు డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ కమర్షియల్ గ్యాస్ ధరల రూపంలో సుమారు 30 లక్షల కోట్ల రూపాయలు ధరలు పెంచిందని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిలు బేరల ధరలు తగ్గిన భారతదేశంలో ధరలు పెంచడంతో పాటు వ్యాట్ పన్ను సెస్ పన్నులతో వాహనదారుల జేబులు కొట్టిన ప్రభుత్వం నేడు పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం బూచి చూపించి డీజిల్, పెట్రోల్ ధరల భారీగా పెంచడం వల్ల ప్రజలు ఆకలితో, భద్రత కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలకు వ్యతిరేకంగా కార్మికులు ప్రజలతో కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ యు శివాజీ, నాయకులు రావి కృష్ణ దేవరాజు, దేవుడు, శేషు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

సైకిల్ పై పార్లమెంట్ కు వెళ్లిన నిరాడంబరుడు పుచ్చలపల్లి

విశాఖపట్నం, మనసులోమాట,, మే 19: పార్లమెంటు మొదటి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, సైకిల్ పై పార్లమెంట్ కు వెళ్లిన నిరాడంబరుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం నాయకులు ఎస్ జగన్నాథరావు తెలిపారు. స్థానిక 69వ వార్డు షీలానగర్లో, కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకులు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సభ మంగళవారం ఘనంగా జరిగింది. అధ్యక్షత వహించిన, సిపిఎం నేత జగన్నాధ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మొదటి ప్రతిపక్ష నాయకుడు కూడా సుందరయ్యే అన్నారు. సుందరయ్య వ్యక్తి కాదని సన్మోహన శక్తి అని, తన యావదాస్తిని, బడుగు బలహీన వర్గాలకు ఇచ్చారన్నారు. సిపిఎం నాయకులు లోకేష్ మాట్లాడుతూ ఆయన త్యాగశీలి అని, పిల్లలు లేకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని, ప్రజల కోసం నిరంతరము పనిచేశారన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో, స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న వ్యక్తి అని, ఆయన చూపించిన ఎర్రజెండా, నేడు కార్మికుల, ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ సత్యవతి, విజయ్, ఎస్ కమలమ్మ , వి తులసి, డి బోలా, జీవీఎంసీ కార్మికులు పాల్గొన్నారు.

మోద కొండమ్మ అమ్మ వారి దర్శనానికి అన్ని ప్రాంతాలకు రవాణా సదుపాయం

- మహిళలు స్త్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనువాసురావు కోరారు

పాడేరు రూరల్ మే 19 మనసులో మాట.. పాడేరు ఇలవేల్పు దైవం శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి 3 రోజుల రాష్ట్ర గిరిజన జాతర సందర్భంగా అమ్మ వారిని దర్శించుకొనే భక్తుల సౌకర్యార్థం రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలకు నుండి ఆర్టీసీ బస్సు సర్వీస్లు నడపడం జరుగుతుందని భక్తులు వాటిని సద్వినియోగం చేసుకొని అమ్మ వారిని దర్శించి తరించాలన్నారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికులకు ఉచిత రవాణా సదుపాయం స్త్రీ శక్తి పథకం ద్వారా అన్ని పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సు సర్వీస్ లలో అందించబడుతుందన్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు అదనపు బస్సులు నడపటం జరుగుతుందని, పాడేరు మిగతా బస్ కాంప్లెక్స్ లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా వారి సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. త్రాగునీరు,మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.

స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న ముగ్గురి అరెస్ట్..

విశాఖపట్నం, మనసులోమాట,మే 19: స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న ముగ్గురిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. నగరంలోని ద్వారకానగర్, బీవీకే కళాశాల సమీపంలో గల నిర్విన్ స్పా సెంటర్ లో మసాజ్ పేరుతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు కాస్ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో సోమవారం రాత్రి ఆ సెంటర్ పై టాస్క్ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో విటుడు సత్యనారాయణ, మేనేజర్ లక్ష్మి, రిసెప్షనిస్ట్ రవితేజను పోలీసులు అదుపులోకి తీసుకొని నలుగురు యువతులను మహిళా సంరక్షణ కేంద్రానికి తరలించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు కేసును ద్వారకానగర్ పోలీసులకు అప్పగించారు.

దళిత బిడ్డ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసింది

ఎమ్మెల్సీ ఆనంతబాబే

- టీడీపీ జిల్లా అధ్యక్షులు పట్టాభిరామ్

విశాఖపట్నం, మనసులోమాట , మే 19: దళిత బిడ్డ సుబ్రహ్మణ్యం ను ఎమ్మెల్సీ ఆనంతబాబు హత్య చేసి డోర్ డెలివరీ చేశారని టీడీపీ జిల్లా అధ్యక్షులు చోడే పట్టాభిరామ్ ఆరోపించారు. మంగళవారం సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో అనేక మంది దళితులపై దాడులు జరిగాయని, సుమారు 200 మంది దళితులను చంపేశారని తెలిపారు. ఎస్ సి సబ్ ప్లాన్ నిధులు రూ 32 వేల కోట్లను జగన్ పక్కదారి పట్టించారని ఆరోపించారు. జగన్ ను రాష్ట్ర ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో 11 సీట్లుకు పరిమితం చేసిన ఆయనకు బుద్ధి రాలేదని విమర్శించారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిని చేసి చంపేశారన్నారు. ఒక రకంగా జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. దళితులను జగన్ కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ నాయకులను రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. టీడీపీ రాష్ట్ర నాయకులు పుచ్చా విజయ్ కుమార్ మాట్లాడుతూ దళితులపై జగన్ ప్రభుత్వం చేసిన దాడులపై సుప్రీంకోర్టు కు వెళ్తానని వెల్లడించారు. టిడిపి దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతం రాజు సుధాకర్, విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఈతలపాక సుజాత, బైరెడ్డి పోతన రెడ్డి, పార్లమెంటు ఎస్ సెల్ అధ్యక్షులు బుడిమూరి గోవింద్ పాల్గొన్నారు,

స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్ కు

పరిశ్రమలు విరాళాలు ఇవ్వాలి

- పేదరిక నిర్మూలనకు పరిశ్రమలు భాగస్వాములు కావాలి
- అనకాపల్లి జిల్లాలో 1.34 లక్షల బంగారు కుటుంబాలు
- జిల్లాను పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి , మే 19 (మనసు లో మాట): రాష్ట్ర సమగ్ర అభివృద్ధి మరియు పేదరిక నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తున్న 'స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్' కు జిల్లాలోని పారిశ్రామికవేత్తలు మరియు కార్పొరేట్ సంస్థలు తమ వంతు మద్దతుగా విరాళాలు అందించాలని, అనకాపల్లి జిల్లాలో 1.34 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, పరిశ్రమలు దత్తత తీసుకోవాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ కంపెనీల పారిశ్రామికవేత్తలతో జరిగిన 'స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047' సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్' స్టేట్ డైరెక్టర్ సాంబశివరావు లతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పరిశ్రమల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ

పరిశ్రమలు ఏదైనా ఒక గ్రామాన్ని లేదా మండలాన్ని దత్తత తీసుకుని, అక్కడ మౌలిక వసతుల కల్పన మరియు ప్రజల ఎమోషనల్, మెంటల్ స్పేస్‌కు అండగా నిలుస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలిపారు. ఒకవేళ వ్యక్తిగతంగా సమయాన్ని కేటాయించ లేకపోయినా, ఈ పథకం కింద అనుమతించ బడిన క్రౌడ్ ఫండింగ్ లేదా క్రౌడ్ సోర్సింగ్ ద్వారా పరిశ్రమలు మరియు వ్యక్తులు తమ భాగస్వామ్యాన్ని అందించవచ్చన్నారు. పరిశ్రమలు నేరుగా స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్‌కు నిధులను విరాళంగా ఇవ్వవచ్చని, రాష్ట్ర స్థాయిలో ఉండే ఈ ఫౌండేషన్‌కు ఏ జిల్లాలో ఏ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలో, ఎక్కడ నిధులు అవసరమో భౌగోళికంగా, ఆర్థికంగా స్పష్టమైన అవగాహన ఉంటుందని కలెక్టర్ వివరించారు. పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కమిటీ సమావేశాలలో ప్రభుత్వం యొక్క ఈ అవసరాలను, 'స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్' యొక్క కాన్సెప్ట్‌ను చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ కోరారు. పరిశ్రమలు ఒక నిర్దిష్టమైన టాస్క్ ను ఎంచుకుని ముందుకు వెళ్లవచ్చని లేదా నేరుగా ఫౌండేషన్‌కు నిధులు సమకూర్చడం ద్వారా ఫౌండేషన్ అధికారులే ప్రాధాన్యత క్రమంలో ఆయా రంగాల అభివృద్ధికి ఆ నిధులను వినియోగిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఈ మహత్తర పరివర్తనలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. "స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్" స్టేట్ డైరెక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు వీలుగా ప్రభుత్వం రూపొందించిన'స్వర్ణాంధ్రప్రదేశ్ ట్రాన్స్‌ఫార్మేషన్ విజన్' సాధనలో పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం అత్యంత కీలకమని స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్ డైరెక్టర్ సాంబశివరావు పిలుపునిచ్చారు. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వం పది సూత్రాల విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఈ పది సూత్రాలలో 'పేదరిక నిర్మూలన' అత్యంత కీలకమైన అంశమని స్పష్టం చేశారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్ (పి 4) విధానం ద్వారా పేదరికాన్ని ఎలా నిర్మూలించవచ్చో వివరిస్తూ, ఈ పరివర్తనలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని కోరారు. 2047 నాటికి రాష్ట్రాన్ని సరికొత్తగా మార్చడంలో పరిశ్రమల పాత్రను ఆయన రేఖాచిత్రం ద్వారా వివరించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు మరియు కార్యక్రమాల ద్వారా పి.4 ఫౌండేషన్‌తో పరిశ్రమలు ఏ విధంగా కలిసి నడవవచ్చో సవివరంగా వివరించారు. ఈ లక్ష్యాల సాధన కోసం మరియు పరిశ్రమలకు పూర్తి స్థాయిలో సహకరించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంస్థాగత సౌకర్యాలను ఆయన పారిశ్రామికవేత్తలకు వివరించారు. రాబోయే రోజుల్లో పారిశ్రామిక సంఘాలతో ఏ విధంగా కలిసి ముందుకు సాగాలి, ఉమ్మడి వ్యూహాల ద్వారా స్వర్ణాంధ్ర విజన్‌ను ఎలా సాకారం చేయాలనే అంశంపై పారిశ్రామికవేత్త లకు వివరించారు. ఈ సమావేశంలో సిపిఓ రామారావు, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ పి కె పి ప్రసాద్, జిల్లా పరిధిలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వివిధ పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు మరియు ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలు తరుపున పోరాడేవారే సుందరయ్య వారసులు : సిపిఎం

విజయనగరం టౌన్, మే 19 (మనసులో మాట) : ప్రజలు తరుపున, వారి సమస్యలు పట్ల, సమ సమాజం కోసం ఎవరైతే పోరాడుతారో వారే పుచ్చలపల్లి సుందరయ్య వారసులు అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా స్థానిక కె ఎల్ పురంలో ఉన్న పార్టీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జెండాను జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం పూలమాల వేసి నివాళులు అర్పించారు. వర్ధంతి సభను ఉద్దేశించి కేంద్రం కమిటీ సభ్యులు లోకనాథం మాట్లాడుతూ దేశంలో ఉన్న సమస్యలన్నింటినీ ఆనాడే సుందరయ్య తెలిపారన్నారు. దేశంలో పొదుపు చర్యలు చేపట్టాలని నేడు మోదీ చెబుతున్నారని, సుందరయ్య జీవితంలో అమలు చేయడం జరిగిందని అన్నారు. ఆయన భూ స్వామ్య కుటుంబంలో పుట్టి పేదలు కోసం పని చేసారన్నారు. అందరికీ సమాన హక్కుల ఉండాలని, సోషలిజం రావడం కమ్యూనిస్టులతోనే సాధ్యమని కమ్యూనిస్టుగా మారడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. దానికి నాయకత్వం వహించారన్నారు. పార్లమెంటరీ రంగం ఎలా ఉండాలనేది చూపించి, సైకిల్ మీద వెళ్ళడం జరిగిందన్నారు. దేశం వ్యవసాయరంగంలో, పారిశ్రామిక రంగంలో ఎట్లా ఉండాలో అనాడు పార్లమెంట్లో చర్చించడం జరిగిందన్నారు. నేడు అధికార, ప్రతిపక్షాలు మధ్య ద్వేషాలు తప్ప ప్రజలు, రాష్ట్రాలు గురించి మాట్లాడే పరిస్తితి లేదన్నారు. దేశ చరిత్రలో నిజమైన కమ్యూనిస్టు ఎవరైనా ఉన్నారంటే అది సుందరయ్య అన్నారు. పోరాటాలు ద్వారానే హక్కులు వస్తాయని చెప్పి చేసి చూపించిన వ్యక్తి అన్నారు. పోరాటాల వారసత్వాన్ని ఇచిన వ్యక్తి ఆయనన్నారు. ప్రజలు మధ్య కలుషితం లేని సమాజం ఏర్పాటు కావాలని చెప్పిన వ్యక్తి అన్నారు. మోదీ వచ్చిన తర్వాత కార్మికులు మీద దాడి,లేబర్ కోడ్లు, వ్యవసాయ కార్మికులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు తరుపున పోరాడేవారే సుందరయ్యవారసులన్నారు. ఆయన వారసత్వాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు కొనసాగించాలని, అదే నిజమైన నివాళి అని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, కార్యదర్శి వర్గ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే రథసారథులు..

కె.కోటపాడు,మే19(మనసులో మాట): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే రథసారథులు అని, వారిత్యాగాలే విజయాలకు మూలమని, ప్రతి కార్యకర్తకు గౌరవం, గుర్తింపు కల్పించడమే కర్తవ్యంగా ముందుకు సాగుతున్న యువగళం నేత నారా లోకేష్ స్ఫూర్తితో "కార్యకర్తే అధినేత" కార్యక్రమం నిర్వహిస్తున్నామని టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఉదయం మండలంలో లంకవానిపాలెం, పింద్రంగి, దాలివలస గ్రామాల్లో అయన పార్టీ శ్రేణులను కలిశారు. ఈ సందర్భంగా కార్యకర్తల నుంచి తనదృష్టికి వచ్చిన సమస్యలు, అభిప్రాయాలు, సూచనలు విన్నారు. సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని అప్పలనాయుడు అన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్, లంకవానిపాలెం గ్రామం నాయకులు అవుగడ్డ సోంబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జూరెడ్డి రాము, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కన్నూరు సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ జామి శ్రావణ్, పాతవలస, కె.సంతపాలెం టీడీపీ గ్రామ కమిటీల అధ్యక్ష, కార్యదర్శిలు, బండారు గంగు నాయుడు జడ్పీటీసీ మాజీ సభ్యుడు కశిరెడ్డి అప్పలనాయుడు, కె.కోటపాడు కోఆపరేటివ్ చైర్పర్సన్ చీపురుపల్లి రామారావు,నాయకులు పూడి నారాయణ మూర్తి, బొడ్డు అక్కునాయుడు, కొల్లి వెంకటరమణ, యడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తే అధినేత కార్యక్రమంలో లంకవానిపాలెం గ్రామాన్ని సందర్శించిన టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు ను దేశం పార్టీ సీనియర్ నాయకులు సోంబాబు గ్రామ టీడీపీ, నాయకులు కార్యకర్తలు ఆహ్వానించారు, సన్మానించారు.

టౌన్ హాల్ క్లబ్ ఆధ్వర్యంలో సాలాపు రామారావుకు ఘనంగా సత్కారం

గాజువాక (మనసులోమాట)మే 19.. శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైన సాలాపు రామారావును టౌన్ హాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ కనకమాలక్ష్మి దేవస్థానం చైర్మన్ టౌన్ హాల్ క్లబ్ అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు, సెక్రెటరీ డాక్టర్ రాజ పాత్రుడు మాట్లాడుతూ మంచి మనిషి, సౌమ్యుడుగా పేరు తెచ్చుకొని టౌన్ హాల్ క్లబ్ లో సభ్యుడైన సాలపు రామారావును కనకమాలక్ష్మి దేవస్థానం పాలకమండలి సభ్యుడుగా ఎన్నిక అవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రామారావు మరెన్నో ఉన్నతి పదవులు అధిరోహించాలని భగవంతుడుని ప్రార్థించామని తెలిపారు. అనంతరం సాలాపు రామారావు మాట్లాడుతూ టౌన్ హాల్ క్లబ్ ఆధ్వర్యంలో నాకు సత్కారం జరగడం తీపి జ్ఞాపకం అని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా టౌన్ హాల్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిత్యం నిర్వహిస్తారని, నేను కూడా ఒక సభ్యుడుగా ఉండడు గర్వపడుతున్నానని తెలిపారు. నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ దేవస్థానం అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నర్వ రాంబాబు, జాయింట్ సెక్రెటరీ మహేష్, ట్రెజరర్ రాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

మారిశెట్టి నూకరత్నం పెదకర్మ కార్యక్రమానికి భారీగా హాజరైన బిజెపి శ్రేణులు

- అంజలి ఘటించిన ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి రూరల్, మే 19 (మనసులో మాట): అనకాపల్లి 80 డివిజన్ బిజెపి ఇంచార్జ్, వి బి జి రామ్ జి జిల్లా కోకన్వీనర్ మారిశెట్టి భాస్కరరావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం పెద్దకర్మ కార్యక్రమం అనకాపల్లి పట్టణం, గవరపాలెం, పల్లపువీధిలో నిర్వహించారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు,దాడి రత్నాకర్, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర తదితర ప్రముఖులు కార్యక్రమానికి హాజరై, భాస్కరరావు ఇతర కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మారిశెట్టి నూక రత్నం చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో భీమరశెట్టి రామ్, పీలా నాగ శ్రీను, కొణతాల రత్నకుమారి, బిఎస్ఎం కె జోగి నాయుడు, కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కృష్ణాజీ, కోరిబిల్లి పరి, బిజెపి నాయకులు బొడ్డేడ నాగేశ్వరరావు, కొణతాల రాజాబాబు, గైపూరి రాజు, పొలమరశెట్టి నాగేశ్వరరావు, ఓరుగంటి నాగమణి, కొణతాల అప్పలరాజు, గొంతిన భక్త సాయి రామ్, ఉడా రమేష్, సీనియర్ జర్నలిస్టు పెంటకోట జోగినాయుడు తదితరులు అంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలి

- నియోజకవర్గ ప్రత్యేక అధికారి వీటీ రామారావు

గంట్యాడ, మే 19 (మనసులో మాట): ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని, మంగళవారం గంట్యాడలో గజపతినగరం నియోజకవర్గ ప్రత్యేక అధికారి వీటి రామారావు సూచించారు. గంట్యాడ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పి4, పి జి ఆర్ ఎస్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పి4 పురోగతి, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అమలు, వివిధ శాఖల పనితీరు సూచికలు, ప్రజా సేవల మెరుగుదలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారి వి టి రామారావు మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతమైన అమలు, ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం, శాఖల మధ్య సమన్వయం, లక్ష్యాల సాధన పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి, స్వర్ణాంధ్ర విజన్ 2047 యంగ్ ప్రొఫెషనల్ డాక్టర్ ఏ సురేంద్ర లు పలు విషయాలపై మాట్లాడారు. గంట్యాడమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు, రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ అల్లు విజయ్ కుమార్, తాటిపూడి ప్రాజెక్టు చైర్మన్ జగన్నాథం, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంగదబూరు అంగన్వాడి సెంటర్ పరిధిలో కిషోర్ వికాస వేసవికాల శిక్షణ

వి మాడుగుల మే 19 (మనసులో మాట)జిల్లా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ సాధికారత అధికారి మరియు జిల్లా బాల సంరక్షణ అధికారి వారి ఆదేశాలు మేరకు వి. మాడుగుల మండలంలో ఎం గదబూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ పరిధిలో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ వి. మాడుగుల,సిడిపిఓ మేడం గారు,సూపర్వైజర్,అంగన్వాడి వర్కర్ వారి ఆధ్వర్యంలో సెషన్- 6 "చట్టాలపై అవగాహన వాటి యొక్క ప్రాముఖ్యత " గురించి "కిశోర వికాస వేసవికాలం శిక్షణ కార్యక్రమాలు"11 సంవత్సరం నుండి 18 సంవత్సరాల లోపు గల కౌమారదశ బాల బాలికలకు గ్రామస్థాయిలో సంఘాలను ఏర్పాటు చేసి వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం బాలుడికి వీటి ద్వారా కౌమార దిశలో గల పిల్లల సమస్యలు గురించి మరియు చట్టాలపై అవగాహన వాటి యొక్క ప్రాముఖ్యత ఫోక్సో యాక్ట్ ,చైల్డ్ మ్యారేజ్, రైట్ టు ఎడ్యుకేషన్, పిల్లలందరినీ సక్రమ మార్గం వైపు తీసుకువెళ్లడమే దీని ముఖ్య ఉద్దేశము అంతేకాకుండా బాల బాలికలు ఎవరు కూడా రక్తహీనత గురికాకుండా ఆరోగ్య సమస్యల నుండి ఎలాగా మెరుగుపడాలని, ఎలాంటి ఆహారం తీసుకుంటే మంచిదని చెప్పడం జరిగింది. సెల్ఫ్ ఎవర్నెస్, ఆత్మవిశ్వాసన పెంచే స్వకియా అవగాహన, బాలల రక్షణ ,ఆరోగ్యము, విద్య, మంచి పోషకాహారము, వ్యక్తిగత పరిశుభ్రత విషయాలపై పూర్తి అవగాహన కల్పించి దీని యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో వి.మాడుగుల ప్రాజెక్ట్, సిడిపిఓఎర్రయమ్మ గారు, సూపర్వైజర్ ఈశ్వరి మేడం, అంగన్వాడి కార్యకర్తలు, ఆశవర్కర్, డి సి పి యుసామాజిక కార్యకర్త జూ.మంగ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

మోదకొండమ్మ జాతరలో మెగా బాడీ బిల్డింగ్ షో ఆకట్టుకుంది

పాడేరు రూరల్ మే 19 మనసులో మాట శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి 2026 జాతర సందర్భంగా సుబ్బుస్ బాడీ కేర్ జిమ్ ఆధ్వర్యంలో మెగా బాడీ బిల్డింగ్ షో కార్యక్రమం సినిమా హాల్ స్టేజ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, పల్సర్ బైక్ ఝాన్సీ, మాస్టర్ రమేష్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువత శారీరక దృఢత్వం, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని వారు సూచించారు. కార్యక్రమంలో పండగ ప్రధాన కార్యదర్శులు భూ రెడ్డి నాగేశ్వరరావు, వైయి ఆకుల సత్యనారాయణ, రుబ్బి రాము, గిడ్డి వెంకట్ పాల్గొన్నారు. స్టేజ్ ఇన్చార్జ్గా కొట్టగుల్లి రమేష్ వ్యవహరించగా, ఎలక్ట్రికల్ హరి, కోటపాడు శ్రీను, ఆంధ్ర ఊటీ చక్రి, పచ్చ బుజ్జి, గంజి రమణ, టీ స్టాల్ జగన్, మేస్త్రి కుమార్, జిమ్ కోచ్ ధనరాజ్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బాడీ బిల్డింగ్ ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

శక్తి యాప్ వినియోగం పై అవగాహన కలిపించిన సి. ఐ. కే. నారాయణ రావు

బొబ్బిలి, మే 19(మనసు లో మాట.. అభ్యుదయం 2.0 లో భాగంగా మంగళవారం నాడు మండలంలోని దిబ్బ గూడువలస గ్రామంలో సీఐ కే నారాయణ రావు ఆధ్వర్యంలో ఉపాధి వేతన దారులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ అవగాహన లో సమాజం లో మహిళ లు, పిల్లలు పై జరుగుతున్న అత్యాచారాలు, నేరాలు పైన, శక్తి యాప్ ప్రాముఖ్యత పై, సైబర్ నేరలు పై, గంజాయి, డ్రగ్స్ కు పిల్లలు, యువత బానిసలుగా మారకుండా చూడాలని, రోడ్డు ప్రమాదాలు, తీసుకోవలసిన జాగ్రత్త లు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమం లో అయన తో పాటు సిబ్బంది, ఉపాధి వేతనదారులు పాలుగోన్నారు.

ఉద్యమమే ఊపిరిగా పుచ్చలపల్లి

బుచ్చియ్యపేట, మే 19 (మనసు లో మాట): కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఉద్యమమే ఊపిరిగా పోరాటం చేసిన గొప్ప నాయకుడని సీఐటీయూ బుచ్చయ్యపేట మండల కార్యదర్శి పి.సాంబశివరావు అన్నారు. మండలంలోని బంగారు మెట్ట గ్రామంలో మంగళవారం పుచ్చలపల్లి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఎంపీగా ఎమ్మెల్యేగా పనిచేసిన సుందరయ్య నిరాడంబర జీవితాన్ని గడిపారన్నారు. చట్టసభలకు సైకిల్ పైనే వెళ్లే వారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కరోనా లాంటి కష్టకాలంలో కూడా ప్రజలపై భారం పడకుండా పాలన చేసిన వైసీపీ

- వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ

నెల్లిమర్ల, మే 19, మనసులో మాట : గత వైసీపీ ప్రభుత్వ పాలనలో తీవ్రస్థాయిలో కరోనా వైరస్ విజృంభించి ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రాని పరిస్థితులలో, ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఆదాయం లేని, రాని కష్టకాలంలో కూడా ప్రజలపై భారం పడకుండా వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందించారని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ అన్నారు. నెల్లిమర్లలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భారీ ప్రాజెక్టులు నిర్మాణంతో పాటు సంక్షేమ పథకాల పైకం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసి పేదలను ఆదుకున్నామని గుర్తు చేశారు. అప్పట్లో రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి నిత్యావసర ధరలు పెరగకుండా నియంత్రించారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా, ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో విఫలమై, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తోందని ఆయన విమర్శించారు.

గుప్పెడు అన్నం కోసం పుట్టెడు కష్టాలు

- 30కే జి ల రేషన్ బియ్యం కోసం 50 కిలోమీటర్ ప్రయాణం

అనంతగిరి మే 19 మనసులో మాట.. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గుమ్మా పంచాయతీ కళ్యాణి గుమ్మి గ్రామం28 కుటుంబాలు గిరిజన కొండ దొరలు జీవనం సాగిస్తున్నారు వీరితోపాటు కడ రేవు గ్రామానికి 20 గిరిజన కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు ఈ రెండు గ్రామాలనుండి గుమ్మ పంచాయితీ డిపో కేంద్రానికి వెళ్లడానికి కళ్యాణి గుమ్మి నుండి 50 కిలోమీటర్లు కడరేవు గ్రామం నుండి సుమారు 25 కిలోమీటర్ దూరం కొండలు కొనాలు లోయాలు దాటి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చౌక ధర దుకాణానికి వెళ్లడానికి ఒక రోజంతా పనులు మానుకొని పొట్టకూటి కోసం 30 కేజీల 10 కె జి బియ్యం కోసమైనా నడవవలసిన దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు ఈ రెండు గ్రామస్తులు గుమ్మ పంచాయితీ ప్రభు వీరి ప్రయాణం ఉదయం 6 గంటలకు బయలుదేరి రేషన్ బియ్యం విడిపించుకుని తిరుగు ప్రయాణం

రాత్రి 11 గంటలకు సమయం గ్రామంలో చేరుకుంటున్నామని రాత్రి వేళలో కాగడాల వెలుతురుతో బియ్యం మోసుకొని ఎత్తైన కొండలు ఎక్కుతూ దిగుతూ బియ్యాన్ని నెత్తి మీద మూసుకొని నడవవలసిన పరిస్థితి ఏర్పడడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన చెందారు గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు దేవరపల్లి మండలం సమిది గ్రామం వరకు ఆటోలో తీసుకొచ్చి ఇచ్చేవారని గ్రామస్తులు గుర్తు చేశారు ఇంటింటి బియ్యం పథకం కూటమి ప్రభుత్వం తీసేయడంతో రేషన్ బియ్యం తెచ్చుకోవడం రోజులు పడుతున్నాయని ప్రత్యేక డిపో ఏర్పాటు కొరకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి 2025 ఆగస్టు నెలలో ఫిర్యాదు చేసిన ఇప్పటికి ఎటువంటి స్పందన లేకపోవడం విచారకరమని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్పందించి ప్రత్యేకమైన డిపో ఏర్పాటు చేస్తే పినకోట పంచాయతీ కొట్టుగూడా. కట్టపూడి సింధూలపాడు. గ్రామాల గిరిజనులకు చాలా ఉపయోగపడుతుంది. ఈ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ సందర్శించాలి. గిరిజన కష్టాలు తెలుస్తాయని ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో తక్షణమే రేషన్ డిపో ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు

పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి

చీడికాడ, మే 19, (మనసులో మాట).. కమ్యూనిస్టు గాంధీ గా పేరుగాంచి దక్షిణ భారత దేశ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా కొండ్లకత్తూరు పార్టీ శాఖ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి కుంబోయిన కన్నబాబు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం చీడికాడ మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారని తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మందికి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష నాయకుడిగా పార్లమెంటుకి సైకిల్ మీద వెళ్లేవారని పిల్లలు పుడితే స్వార్థం వస్తుందని పిల్లలు లేకుండా తన జీవితాన్ని, ఆస్తిని ప్రజలకు అంకితం చేశారు నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు చర్యల పేరుతో పేదల పొట్టలు కొట్టి పెద్ద పెద్ద కార్పొరేట్లకు ప్రజల ఆస్తులను శ్రమను ధారపోస్తున్నారని వీటికి వ్యతిరేకంగా సుందరయ్య చూపినట్టి బాటలో ప్రజా పోరాటాలు ఉధృతం చేసి ప్రజలకు విద్య, ఉపాధి, వైద్యం వంటి మౌలిక సౌకర్యాలు కల్పించేలా ప్రజలను చైతన్య పరచాలని మత్స్యకారులకు ఉపాధి పోయేలా పరిశ్రమల వ్యర్థాలు సముద్రంలో కలుస్తుండటంతో సాంప్రదాయ వృత్తులు సాగడం లేదని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ తరులు తగ్గించాలని ,తీర ప్రాంతంలో భూములను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి కె కన్నబాబు పైడితల్లి నాగరాజు నూకాలమ్మ గున్నమ్మ దేవుడమ్మ అప్పలనాయుడు సాయికుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలను సకాలంలో గుర్తించి,నిర్ధారణ చేయాలి

- ఎం.సి.డి పిఓ డా జగన్ మోహన్

పార్వతీపురం (బలిజిపేట)మనసులో మాట,, మే19 : ఆరోగ్య పరమైన సమస్యలను సకాలంలో గుర్తించి నిర్ధారణ చేయాలని తద్వారా వెంటనే తగు చికిత్స అందిస్తే వ్యాధి తీవ్రత కాకుండా నివారించవచ్చని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. అరసాడ , బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ముందుగా పిహెచ్సీలో ఆరోగ్య తనిఖీలు పూర్తి చేసుకున్న గర్భిణీలు,రోగులతో మాట్లాడి వైద్య సేవలపై తెలుసుకున్నారు. రోగులకు ప్రతీ రోజూ నిర్వహిస్తున్న ఓపి, ఈహెచ్ఆర్ , ల్యాబ్ పరీక్షలు, చికిత్సా వివరాలు పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో,అటు క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సమస్యలను సకాలంలో స్పష్టంగా తెలుసుకోవాలన్నారు. కేంద్రంలో మందులు, ఓఆర్ఎస్ లభ్యత తనిఖీ చేశారు. పిహెచ్సీ ప్రసవాలపై ఆరా తీసి, కాన్పుల రికార్డు పరిశీలించారు. ఎన్.సి.డి సర్వే పై ఆరా తీసి ఆన్లైన్ నమోదు పరిశీలించారు. క్యాన్సర్ లక్షణాలున్న వారిని పిఓయు లో తుది నిర్ధారణ చేయించాలన్నారు. బిపి, షుగరు వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం మెరుగు తీరుపై పర్యవేక్షించాలన్నారు. ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై ప్రతీ వారం సెక్రటేరియట్స్ వారీగా నివేదికలను పరిశీలించి, పురోగతి చెందేలా చూడాలని వైద్యాధికారులు, సూపర్వైజర్స్ ను ఆదేశించారు. వేసవి ఉష్ణోగ్రత ల కారణంగా సమస్యలు తలెత్తకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా జి. శశిధర్ , డా. మాధురి, సూపర్వైజనర్స్ సత్యవతి, నాని, వైద్య సిబ్బంది ఉన్నారు.

నేరాలు నియంత్రణకు సీసీ కెమెరాలు తోడ్పాటు

- మునగపాక ఎస్సై ప్రసాదరావు

మునగపాక, మే 19, మనసులో మాట మండలంలోని నాగవరం గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో మొత్తం 11 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. దసలవారీగా వివిధ గ్రామాల్లో ఈ సీసీ కెమెరా ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రసాద్ తెలిపారు

ఆర్.డబ్ల్యూ.ఎస్ లో కాంట్రాక్ట్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజినీరింగ్ అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 19 : జిల్లాలోని గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగంలో స్వచ్ఛ భారత్ మిషన్ – గ్రామీణ కింద పలు కాంట్రాక్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజినీరింగ్ అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు గాను అర్హులైన గ్రాడ్యుయేట్ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. మొత్తం మూడు విభాగాలలో ఖాళీలు ఉన్నాయని, వీటికి అభ్యర్థులు తమ దరఖాస్తులను స్వయంగా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పోస్టుల వివరాల్లోకి వెళ్తే... నిర్వహణ సమాచార వ్యవస్థ (ఎం ఐ ఎస్) విభాగంలో ఒక ఖాళీ ఉందని, కంప్యూటర్ సైన్స్ డిగ్రీతో పాటు కంప్యూటర్ రంగంలో కనీసం రెండేళ్ల అనుభవం ఉన్నవారు దీనికి అర్హులన్నారు. దీనికి నెలకు రూ.20,వేలు వేతనం ఇస్తారని తెలిపారు. అలాగే, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఒక పోస్టు ఖాళీగా ఉందని, పర్యావరణ అధ్యయనాలలో డిగ్రీ ఉండి, గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణలో కనీసం రెండేళ్ల అనుభవం ఉన్నవారు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దీనికి కూడా నెలకు రూ.20,వేలు – వేతనం చెల్లిస్తారని అన్నారు. వీటితో పాటు అకౌంటెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ విభాగంలో ఒక పోస్టు అందుబాటులో ఉందని, సిస్టమ్ పరిజ్ఞానంతో కూడిన డిగ్రీ, రెండేళ్ల అనుభవం మరియు టైపింగ్ (అప్పర్ హ్యాండ్) వచ్చిన వారు దీనికి అర్హులని, ఈ పోస్టుకు నెలకు రూ.18,500/– వేతనం లభిస్తుందని వివరించారు.

అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 30వ తేదీ లోపు స్వయంగా అందించాలని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులను "జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం, బెలగాం రైల్వే గేట్ సమీపంలో, బంగారమ్మ గుడికి ఎదురుగా, బెలగాం, పార్వతీపురం 535501" అనే చిరునామాలో అందజేయాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాల కోసం అభ్యర్థులు 7036214121 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అర్హులైన 4,124 మంది మత్స్యకారుల ఖాతాల్లో

రూ.8.248 కోట్లు జమ

- "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి, కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల,మే 19, మనసులో మాట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకార కుటుంబాల ఆర్థిక భద్రతకు భరోసా కల్పించడానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మత్స్యకారుల సేవలో" కార్యక్రమం విజయనగరం జిల్లా భోగాపురం మండలం ముక్కం గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సముద్రంలో చేపల పునరుత్పత్తి కాలమైన 61 రోజుల వేట నిషేధ సమయంలో (ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు) మత్స్యకారులు జీవనోపాధి కోల్పోకుండా, గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10,000/–లను ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.20,000/–లకు పెంచి నేరుగా డీబీటీ (ఇదీ) పద్ధతిలో అర్హుల ఖాతాల్లో జమ చేస్తోందని స్పష్టం చేశారు. విజయనగరం జిల్లాలో 28 కిలోమీటర్ల తీర ప్రాంతం, 19 మత్స్యకార గ్రామాల్లోని మొత్తం 4,124 మంది అర్హులైన మత్స్యకారులకు రూ.8.248 కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని, ఇందులో ముక్కం గ్రామం నుండి అత్యధికంగా 200 పడవలకు సంబంధించి 1,047 మంది లబ్ధిదారులు ఉన్నారని ఆమె వివరించారు. అదేవిధంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తన ప్రసంగంలో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మత్స్యకారులపై ఉన్న ప్రత్యేకమైన అభిమానాన్ని, ప్రేమాభిమానాలను గుర్తుచేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులు పడవ ప్రమాదానికి గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో, ప్రభుత్వం కంటే ముందే స్పందించి బాధితులకు సొంత నిధులతో తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్న మొట్టమొదటి నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఆమె కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో మత్స్యకారుల అభివృద్ధికి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని స్పష్టం చేశారు.

ఈ సభలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు,డెంకాడ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు , డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, మాజీ డీసీసీబీ బ్యాంక్ వైస్ చైర్మన్ చనమల వెంకటరమణ , నెల్లిమర్ల జనసేన పార్టీ అబ్జర్వర్ కరుముజ్జి గోవింద్, పూసపాటిరేగ మండల జనసేన పార్టీ అబ్జర్వర్ గుడివాడ జమ్మరాజు , భోగాపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వందనాలు రమణ, జనసేన పార్టీ మండల కోఆర్డినేటర్ పల్లంట్ల జగదీష్, గూడపువలస సర్పంచ్ మరియు భోగాపురం మండల సీనియర్ నాయకులు మట్ట అయ్యప్ప రామకృష్ణారెడ్డి , డెంకాడ మండల జనసేన పార్టీ అబ్జర్వర్ పైలా శంకర్ పాల్గొన్నారు.

అదేవిధంగా మత్స్యకార గ్రామాల నుండి విచ్చేసిన ప్రముఖ నాయకులు భోగాపురం మండలం కార్పొరేషన్ సొసైటీ మాజీ చైర్మన్ మరియు ముక్కాం మాజీ సర్పంచ్ మైలపల్లి అప్పలకొండ , ఏపీ ఫిషరీస్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మైలపల్లి నరసింహులు , ఏపీ మత్స్యకార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం , చింతపల్లి ఎంపీటీసీ మైలపల్లి తాత, ముక్కం ఎంపీటీసీ గానగల్లు బాబూజీ , కోనాడ మాజీ సర్పంచ్ బొడ్డు ఎల్లాజీ , ముక్కం జనసేన పార్టీ నాయకులు వాసుపల్లి దాసు, చింతపల్లి జనసేన పార్టీ నాయకులు బర్రె తాతారావు , తిప్పలవలస జనసేన పార్టీ నాయకులు అభి, మూగు శ్రీను, చేపలకంచెరు జనసేన పార్టీ నాయకులు వాసుపల్లి రాము మరియు మైలపల్లి అమ్మోజి , కొండరాజుపాలెం జనసేన పార్టీ నాయకులు బడి గురుమూర్తి, యూరప్ జీకే , చోడిపల్లి పేట గ్రామ జనసేన పార్టీ నాయకు చౌడపల్లి రమేష్, చౌడుపల్లి అప్పుడు , స్థానిక మత్స్యశాఖ అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మత్స్యకార సోదరులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

జర్నలిస్ట్ భరద్వాజ్ చక్రవర్తికి జాతీయ పురస్కారం

- ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ సన్మానం

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 19 : ఒక మంచి ఆలోచన, సమాజానికి మేలు చేసే ఆశయం ఎప్పుడూ వృథా పోవు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ఆకలి తీరుస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, దాని అమలు తీరును అద్భుతంగా విశ్లేషించిన విజయనగరం జర్నలిస్ట్ భరద్వాజ్ చక్రవర్తికి ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. ప్రాథమిక విద్యాసంస్థల్లో ఈ పథకం పర్యవేక్షణ, ఆహార నాణ్యత ప్రమాణాలపై రూపొందించిన ప్రత్యేక పరిశోధనాత్మక పత్రం జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికైంది. ఈ నేపథ్యంలో మంగళ వారం కలెక్టరేట్ మీడియా పాయింట్ వద్ద ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. మధ్యాహ్న భోజన పథకం కేవలం విద్యార్థుల ఆకలి తీర్చడమే కాకుండా, వారి హాజరు శాతాన్ని పెంచడానికి, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతోంది. ప్రాథమిక విద్యనభ్యసించే పేద విద్యార్థులకు ఈ పథకం ఒక వరంగా మారింది. ఈ అంశాన్ని భరద్వాజ్ చక్రవర్తి తన కథనంలో వినూత్నంగా విశ్లేషించారు. పథకం అమలులో ఎదురవుతున్న సవాళ్లు, క్షేత్రస్థాయి మెళకువలు, లోపాలను అధిగమించడానికి అవసరమైన పరిష్కార మార్గాలను క్షుణ్ణంగా వివరించారు. ఇటీవల విశాఖపట్నంలో గ్లోబల్ ఐకాన్ సంస్థ వారు నిర్వహించిన నాయకత్వ సదస్సులో భరద్వాజ్ చక్రవర్తి అందించిన ఈ ప్రత్యేక కథనానికి గాను ఆ సంస్థ ప్రతినిధులు ఆయనకు ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి అవార్డును అందజేశారు. జిల్లాకు చెందిన ఒక జర్నలిస్ట్‌కు ఈ స్థాయి గుర్తింపు, పురస్కారం రావడం పట్ల స్థానిక పాత్రికేయ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సన్మానం అందుకున్న భరద్వాజ్ చక్రవర్తి మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎంతో ఆసరాగా నిలుస్తోందని, క్షేత్రస్థాయిలో దాని వాస్తవ పరిస్థితులను వెలికితీసేందుకే ఈ పరిశోధన చేసినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వాలు, అధికారులు పనిచేయాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, సభ్యులు పాల్గొని భరద్వాజ్ చక్రవర్తిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే గ్లోబల్ ఐకాన్ సంస్థ సదస్సులో రప్యన్ సాఫ్ట్‌వేర్ సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి బిచ్చోవ్, గుంటూరు తెలుగుదేశం వాణిజ్య విభాగం అధిపతి దుండి ప్రకాష్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పి ఎస్ ఎస్ వి ప్రసాద్ రావు, ఎపియూడబ్ల్యూజే కమిటీ సభ్యులు పంచాయతీ అప్పారావు, రాధాకృష్ణ, కేజే శర్మ, మంత్రి ప్రగడ రవి, శ్రీనివాస్, పత్తిపాటి శ్రీనివాసరావు, రామ్మోహన్, శ్రీనివాస ఆచారి, పాల్గొన్నారు.